సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం
22 సెప్టెంబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

రాజకీయాల్లో ఆరడుగుల బుల్లెట్. "పవన్ కళ్యాణ"

# వంద రోజుల్లోనే No.1



...3లో..

కూటమి పాలనలో డిప్యూటీ సీఎంగా 100 రోజుల్లో 'ఫస్ట్' మార్క్ సొంతం

100రోజుల్లోనే ప్రపంచ రికార్డు బ్రేక్ చేయడంపై- ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు అభినందనలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలందరి తల్లోనాలుకలా ఎదిగిన తీరు.

స్వర్ణగ్రామ పంచాయతీ' కార్యక్రమం దేశవ్యాప్త అమలుకు కేంద్రం ప్రతిపాదన

జాతీయస్థాయి సనాతన ధర్మరక్షణ బోర్డు పై పవన్ ప్రకటనపై సర్వత్రా హర్షం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో జనసేన నేత పవన్ కళ్యాణ్ సరికొత్త రికార్డుతో సంచలన చరిత్ర సృష్టించారు. వందరోజుల పాలనలో ప్రపంచ రికార్డును బ్రేక్ చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలని పవన్ చేసిన సూచనను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. అదే విధంగా ప్రతిపాదించిన స్వర్ణ గ్రామపంచాయతీ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్రం భావించడం హర్షణీయ పరిణామం. డిప్యూటీ సీఎం గా 100 రోజుల పాలనలో పవన్ ఫస్ట్ మార్క్ సాధించి రికార్డును నెలకొల్పారు. సినీ వినీలాకాశంలో, రాజకీయ చదరంగంలో ఆయన ఎదిగే కొద్దీ ఒదిగి ఉండే తత్వం ప్రజలను, వివిధ రాజకీయ పార్టీ నేతలను విశేషంగా ఆకర్షిస్తోంది..

# 26 న జనసేనలో చేరనున్న కిలారు వెంకట రోశయ్య

- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో కిలారు భేటీ
- జనసేనలో చేరనున్న పొన్నూరు నియోజకవర్గంలోని పలువురు వైకాపా నేతలు
- జనసేనలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్
- ఏర్పాట్లు చేస్తున్న రోశయ్య అనుచరులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** పొన్నూరు మాజీ శాసనసభ్యులు కిలారు వెంకట రోశయ్య ఈనెల 26న జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరుతున్నారు. ఈ మేరకు శనివారం కిలారు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను క్యాంపు కార్యాలయంలో కలిసి చర్చించారు.. కిలారు రోశయ్యతో పాటు వైకాపా మాజీ ఎమ్మెల్యే కృష్ణాజిల్లా జగ్గయ్యపేట కు చెందిన సామినేని ఉదయభానుతో పాటు మరి కొంతమంది

మిగతా 3లో..

## వి.ఐ.టి-ఏ.పిలో ఘనంగా నాల్గవ స్నాతకోత్సవం



తుళ్లూరు మేజర్ న్యూస్.ఆంధ్ర ప్రదేశ్, అమరావతిలోని విఐటి-ఏపి విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవంశనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్. ఎస్. అబ్దుల్ నజీర్, మరియు గౌరవ అతిథిగా . అంజద్ ఖాన్ పటాన్ (వైస్ ప్రెసిడెంట్ మరియు సెంటర్ హెడ్, బోష్ గ్లోబల్ సాఫ్ట్వేర్ టెక్నాలజీస్, హైదరాబాద్) హాజరయ్యారు. విఐటి విశ్వవిద్యాలయ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్ అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ఏ2047 యొక్క లక్ష్యాన్ని సాధించటంలో యువత పాత్ర కీలకమని తెలియచేసారు. విఐటి-ఏపి విశ్వవిద్యాలయ విద్యార్థులుగా, దేశ నిర్మాణం మరియు అభివృద్ధికి మీ వంతు కృషి చేయాలని విద్యార్ధులను కోరారు. ఈ నాల్గవ స్నాతకోత్సవంలో పట్టభద్రులయిన విద్యార్థులను అభినందించారు. విఐటి-ఏపి విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న అనేక నైపుణ్యాభివృద్ధి మరియు సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో జూనియర్ కళాశాలలో చదివి మొదటి స్థానంలోనిలిచినప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులకు విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో ఉచిత విద్య మరియు వసతి సౌకర్యాలను అందించే స్టార్స్ పథకం చాలా గొప్ప కార్యక్రమమని తెలియచేసారు. గౌరవ అతిథి శ్రీ. అంజద్ ఖాన్ పటాన్ (వైస్ ప్రెసిడెంట్ మరియు సెంటర్ హెడ్, బోష్ గ్లోబల్ సాఫ్ట్వేర్ టెక్నాలజీస్, హైదరాబాద్) మాట్లాడుతూ కష్టపడి, అంకితభావంతో పని చేసే విద్యార్థులు సవాళ్లు, సమస్యలు ఎదురైనా వాటి నుండి తమ విజయాలకు బాటలు వేసుకొని జీవితంలో అభివృద్ధి చెందుతారని, స్నాతకోత్సవం అనేది అంతం కాదని అది నిరంతర అభ్యాసానికి నాంది అని తెలియచేసారు. విఐటి ఫౌండర్ అండ్ ఛాన్సలర్

మిగతా 3లో..

## చేబ్రోలు గొల్లపాలెం అంగనవాడి సెంటర్లో ఘనంగా పోషణ మహా కార్యక్రమం నిర్వహణ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చేబ్రోలు లోని గొల్లపాలెం అంగన్వాడి సెంటర్లో శనివారం.పోషణ మహా వేడుకలను అంగన్వాడీ కార్యకర్త. గట్టుపల్లి రజిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు ఎస్ వెంకటరమణ , చేబ్రోలు సెక్టార్ సూపర్వైజర్ ప్రేమలత తదితరులు ఈ కార్యక్రమానికి చిన్నారుల తల్లులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు అన్నప్రాసన, పోషకాలతో కూడిన ఆహార పదార్థాలు ఎలా ఇవ్వాలో సిడిపిఓ వెంకటరమణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేబ్రోలు సెక్టార్ సూపర్వైజర్ ప్రేమలత ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు, గర్భిణీ స్త్రీలు, చిన్నారుల రక్షణకు తీసుకోవాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు . కార్యక్రమంలో భాగంగా హ్యాండ్ వాష్ చేసే విధానాన్ని వివరించారు. స్థానిక అంగన్వాడి కార్యకర్త పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను అక్కడికి తీసుకువెళ్లి చిన్నారులు, గర్భిణీ స్త్రీలకు చూపించి వాటిని ఎలా తయారు చేయాలో వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలు ఎలా తయారు చేసుకోవాలో కూడా వివరించారు.

## గౌడ సంఘం అధ్యక్షులు ను మర్యాదపూర్వకంగా కలసిన పరిశ



**దుగ్గిరాల,మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తుళ్ళూరు శ్రీనివాసరావు ను మర్యాదపూర్వకంగా విద్యుత్ బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ . స్టేట్ ప్రెసిడెంట్ పరిశ వెంకటేశ్వరావు. శనివారం కలిసి బొకే.ను అందజేసినట్లు తెలిపారు. జిల్లాలో గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించినట్లు పరిశ వెంకటేశ్వరావు కోరారు .

## వృద్ధులు, వితంతువులు, గర్భిణీ, విద్యార్థులకు దోమతెరలు పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్:** వరద బాధితుల సహాయార్థం రూరల్ మండలం కొలక లూరు గ్రామానికి చెందిన జనసేన నాయకులు పొన్నెకంటి చక్రవర్తి, తుపాకుల ప్రసాద్ ఆధ్వర్యంలో కిష్కిందపాలెం గ్రామంలో వృద్ధులకు, వితంతువులకు, గర్భిణీలకు, ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులకు శనివారం దోమతెరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గుంటూరు నీలాంబరం,ఎంపీటీసీ సభ్యులు పోలిమట్ల ఆనంద్,వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పులివర్తి జ్యోతిబాబు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నెకంటి చక్రవర్తి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు లంక గ్రామాలు మునిగిపోయాయని మా వంతు సహాయంగా దోమతెరలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు టి.లక్ష్మీరేఖ, ఉపాధ్యాయులు వల్లభనేని వెంకటేశ్వరరావు,పులి వేణుబాబు, కెవి.సుభాషిణి, కెకెబివిఎల్ ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన



**తుళ్లూరు మేజర్ న్యూస్.** బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలపై చైల్డ్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ (అంగన్ వాడీ),గుడ్ షెపర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ సిస్టర్స్ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పి హైస్కూల్ లో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్ వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ,ఆడ పిల్లలకు 18,మగపిల్లలకు 21 ఏళ్ళు నిండకుండా పెళ్లిళ్లు చేయకూడదని అన్నారు. బాల్య వివాహాల వల్ల ఆడపిల్లలు ఆరోగ్య పరంగా ఎన్నో ఆరోగ్య సమస్యలకు గురవుతారని హెచ్చరించారు.బాల్య వివాహాలు జరిపించే వారు,ప్రోత్సహించే వారు జైలుకు వెళ్ళాల్చివస్తుందని హెచ్చరించారు.గుడ్ షెపర్డ్ స్వచ్ఛంద సంస్థ సిస్టర్ మాధవి మాట్లాడుతూ,బాల్య వివాహాలు సమజాభివృద్ధికి నిరోధకాలుగా అభివర్ణించారు.బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం,స్వచ్ఛంద సంస్థలతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వర్ణలత,గుడ్ షెపర్డ్ కాన్వెంట్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ అత్తోట పోతురాజు,హెచ్ ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మన మంచి ప్రభుత్వానికి అపూర్వ స్పందన



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ .దుగ్గిరాలలో ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో శనివారం మన మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు . నూతన ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై దళితవాడలో పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు అపూర్వ స్పందన లభించింది. ముందుగా మండల పరిషత్ కార్యాలయం నుండి ర్యాలీని ప్రారంభించి పర్యటన కొనసాగించారు .ఈ ర్యాలీలో అధికారులు నాయకులు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 26 వరకు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్లను అతికించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ అంశాలపై వివరించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన చట్టాలను రద్దు చేయడం జరిగిందన్నారు . ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలో ఉన్న పథకాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారన్నారు .ముఖ్యంగా ప్రజలకు చంద్రబాబు నాయుడు మేలు చేసే విధంగా పెన్షన్లు ,వడ్డీ లేని రుణాలు ,అన్నా క్యాంటీన్లు వంటివి ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మంచి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పనులను ప్రజలు గుర్తించడం జరిగిందన్నారు .ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాల ను అందరికీ వివరించడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మండల ఇన్చార్జి ఎంపీపీ షేక్ జబీన్,ఇన్చార్జి ఎంపీడీవో పి .శ్రీనివాసరావు ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, పార్టీ సీనియర్ నాయకులు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,చుండూరు ఉమామహేశ్వరరావు, పి. గణేష్ ,డి .చంటి ,పి .రవి, శంకర్ నాయక్ ,సుబ్రహ్మణ్యం కే .ఆంజనేయులు ,పంచాయతీ కార్యదర్శి శరత్, సచివాలయ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో సంస్కృతి సంప్రదాయాలను వైసీపీ మంట కలిపింది: మాజీ మంత్రి డొక్కా..



**తుళ్లూరు మేజర్ న్యూస్..** గడిచిన ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను మంట కలిపిందని మాజీ మంత్రి ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత డొక్కా మాణిక్ వరప్రసాద్ ఆరోపించారు. శనివారం తుళ్లూరులోని ప్రైవేట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కిరాయి మూకలతో ఒక అమ్మాయిని తెచ్చి హింసించిన వారికి తిరుపతి లడ్డూలు కల్తీ చేయడం ఒక లెక్క కాదని డొక్కా మాణిక్య వర ప్రసాద్ అన్నారు.తాడేపల్లి కాంప్లెక్స్ నుండి గత నాలుగు ఏళ్లలో ఏమి జరిగిందో నాకు తెలుసు. కిరాయి కోసం కాంప్లెక్స్ ఉన్న వారు ఎంత కైనా తెగిస్తారు. కిరాయి కోసం.. సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముగ్గురు ఐపీఎస్ లు బొంబాయి కి చెందిన ఆర్టిస్టును తీసుకొని వచ్చి హింసించిన తీరు ప్రజలు గమనించాలని కాంప్లెక్స్ నుండి ఇదంతా జరుగుతుందని దీనికంతటికి ముఖ్య కారణం సజ్జల రామకృష్ణారెడ్డిని అన్నారు.వైసీపీ 5 ఏళ్ళ పాలనలో. సంస్కృతీ, సంప్రదాయాలు, విలువలు, కాపాడిన దాకలాలు లేవు...వాటిని మంట కలిపారు అనిఅన్నారు .సీతారామాంజనేయులు, సజ్జల వస్తే, తిరుపతి, లేదా వెంకటపాలెం వెంకన్న ఆలయంలో ప్రమాణం చేస్తానని తెలిపారుసజ్జల సమక్షంలో.. నేను 4ఏళ్ళు ఉన్న సీతారామాంజనేయులు తో సజ్జల అనేక దుర్మార్గపు పనులు చేయించారు అప్పుడు నేను వున్నాను. నన్ను కూడా కొన్ని దుర్మార్గపు పనులు చెయ్యమన్నారు, నా కు నచ్చక నేను చెయ్యలేదు .సజ్జల ఏమి చెప్పారు అనేది మాత్రం... దేవుడు సన్నిధి లో మాత్రమే చెప్తానని మాణిక్ వరప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో జమ్ముల శ్రీనివాసరావు భోగినేని అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం

### విలేకరుల సమావేశంలో కత్తెర దంపతుల వెల్లడి



**గుంటూరు మేజర్ న్యూస్:** తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని అందిస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ప్రజల మన్ననలు పొందుతుందని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ దంపతులు పేర్కొన్నారు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ ఏర్పాటు చేసి 16,437 ఉపాధ్యాయ పోస్టుల భక్తికి శ్రీకారం చుట్టిందని చెప్పారు పెన్షన్లను 4000 వరకు పెంచడం మే కాకుండా మొదటి నెల ఒక్కొక్కరికి 7000 చొప్పున అందించిందని చెప్పారు రాష్ట్రంలో 65.18 లక్షల మందికి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేశారని తెలిపారు ప్రతినెల ఒకటో తేదీని ఉద్యోగస్తులకు జీతాల అందిస్తుందని అదేవిధంగా గత ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన 1674.47 కోట్ల బకాయిలను చెల్లించిందని తెలిపారు స్థానిక సంస్థలకు 1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారని తెలియజేశారు పేదల ఆకలి తీర్చడానికి ఐదు రూపాయలకే భోజనం అందించే 175 అన్న క్యాంటీన్లు ప్రారంభించారని తెలిపారు కూటమి ప్రభుత్వంలో ప్రజల సుఖ సంతోషాలతో ఉన్నారని ముమ్ముందు మంచి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందుతారని అన్నారు మరో 20 ఏళు ్ళ ఇదే ప్రభుత్వం అధికారులు ఉంటుందని చెప్పారు సమావేశంలో మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు సుద్ధపల్లి నాగరాజు పాల్గొన్నారు

## జనసేనలో చేరిన జొన్న రాజేష్



**తాడేపల్లి,మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా ఏపీడ బ్ల్యూజే ఉపాధ్యక్షులు,కాపు జాగృతి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్న రాజేష్ తన అనుచరులతో శనివారం ఉదయం మంగళగిరి లోని జనసేన కార్యాలయంలో మంగళగిరి పార్టీ ఇన్చార్జి చల్లపల్లి శ్రీనివాసరావు సమక్షంలో పార్టీలో చేరారు. శనివారం ఉదయం కుటుంబ సభ్యులు హారతినివ్వగా జనసేన తాడేపల్లి టౌన్ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు, జనసేన సెంట్రల్ ఆంధ్రజోన్ కన్వీనర్ బాడిత శంకర్ జండా ఊపి భారీ ర్యాలీని ప్రారంభించారు. డీజే,వందలాది ద్విచక్ర వాహనాలు, కార్లతో బయలుదేరిన ర్యాలీ ముందుగా ఉండవల్లి లోని వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలవేసి ఉండవల్లి సెంటర్, తాడేపల్లి టౌన్ మీదగా డోలాస్ నగర్, మంగళగిరి టౌన్, తెనాలి ఫ్లైఓవర్ పక్కన గల జనసేన పార్టీ కార్యాలయంకు ర్యాలీ గా చేరుకున్నారు. చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజేష్ చేరిక జనసేన మరింత బలోపేతం అవుతుంది అన్నారు. జొన్న రాజేష్ తో పాటు సినీ నటులు మారిశెట్టి కిషోర్, గాజుల సురేష్,గాజుల సాయి తేజ,సామల శశి, మారిశెట్టి గోపి కిషోర్, గని షేక్, మారిశెట్టి గోపి కిషోర్, జొన్న వెంకటేశ్వరరావు, రఫీ, మాడ శరత్,పునీత్ నాయుడు తోపాటు ఆయన వర్గం జనసేన పార్టీలో చేరారు.

## విద్యార్థుల పాలిట కల్పవృక్షం కౌండిన్య ఐఏఎస్ అకాడమీ

### శాసన మండలి సభ్యులు కె.యస్. లక్ష్మణరావు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** అతి తక్కువ ఫీజులతో, భోజన వసతి కల్పిస్తూ విద్యార్థులకు పోటీ పరీక్షలలో అత్యున్నత శిక్షణ అందిస్తున్న కౌండిన్య ఐఏఎస్ అకాడమీ విద్యార్థులకు కల్పవృక్షంగా మారుతుందని శాసన మండలి సభ్యులు కె.యస్. లక్ష్మణరావు పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీన గుంటూరులోని వెనిగండ్ల సమీపంలో గల కౌండిన్య ఐఏఎస్ అకాడమీ నిర్వహిస్తున్న మొదటి బ్యాచ్ విద్యార్థుల వీడ్కోలు సభకు కె.యస్. లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు డా! ఇ.వి. నారాయణ విద్యా రంగానికి రోల్ మోడల్ గా మారినారని కొనియాడారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, ఎల్ఐసి, బ్యాంక్ రంగాలలో ఉత్తమ శిక్షణ ఇవ్వడంలో కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ఆదర్శనీయంగా ఉందన్నారు. విద్యార్థులు నిరంతరం పట్టుదలతో ఇష్టపడి చదివి పోటీ పరీక్షలలో గెలుపొందాలని కోరారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ డా! ఇ.వి నారాయణ 20 సంవత్సరాల క్రితమే కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి 2.25 కోట్ల మూలధనాన్ని సమకూర్చి ఇప్పటి వరకు ప్రతిభ గల పేద విద్యార్థులకు రెండు కోట్ల రూపాయల ఉపకార వేతనం ఇవ్వటం అభినందనీయమన్నారు. విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడం కోసం ఏడు కోట్ల రూపాయల విరాళాలు సేకరించి కౌండిన్య ఐఏఎస్ అకాడమీని గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. విద్యార్థులు అకుంఠిత దీక్షతో అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఈవి నారాయణ ప్రసంగిస్తూ ప్రతిభగల పేద విద్యార్థులను ఆదుకోవడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య ఐఏఎస్ అకాడమీ నేతలు వాకా రామ గోపాల్ గౌడ్, చిలక చంద్రమౌళి, బెల్లంకొండ సదాశివ గౌడ్, కంచర్ల యాదాద్రి, పామర్తి సాంబశివరావు, వీరంగి రంగారావు, వేముల శేషాచలం, డాక్టర్ కృష్ణ, డాక్టర్ సాంబశివరావు, వడ్డంగుంట సుబ్బారావు తదితరులు ప్రసంగించారు.

# కూటమి పాలనలో డిప్యూటీ సీఎంగా 100 రోజుల్లో 'ఫస్ట్' మార్క్ సొంతం

**ఉమ్మడి గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలన సరికొత్త రికార్డులకు వేదికైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుదీర్ఘ రాజకీయ అనుభవం, ఉప ముఖ్యమంత్రిగా కొణిదెల పవన్ కళ్యాణ్ వ్యూహాత్మక నైజం కలిసి ఆంధ్రలో ఎన్డీఏ కూటమికి అనతికాలంలోనే మంచి పేరు తెచ్చింది. ప్రధాని మోదీతో పాటు కేంద్ర పెద్దలు సేకరించిన ఇంటెలిజెన్స్ నివేదికల్లోనూ ఏపీ ఎన్డీఏ కూటమి పాలన సంక్షేమాభివృద్ధి దిశగా నడుస్తోందని ప్రజాభిప్రాయం ద్వారా వెల్లడైంది. ఇటీవల ఒకేరోజు రాష్ట్రంలో 3,326 గ్రామసభల నిర్వహణ ద్వారా ఒకేసారి రూ.4,500ల కోట్ల విలువైన అంచనా అభివృద్ధి పనులకు తీర్మానాలు జరగడం.. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అవార్డు దక్కించుకోవడం విశేషం. మొత్తానికి కేవలం వందరోజుల్లోనే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల సమన్వయ నిర్ణయాలు మేధావుల్ని సైతం ఆలోచనలో పడేశాయి. ఖాళీ ఖజానాతో పరిపాలనా పగ్గాలు చేపట్టిన వీరు అతి తక్కువ కాలంలో సంపద సృష్టిపై మొండిధైర్యంతో ముందుకెళ్తున్నారని విమర్శకులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు.



**అజేయుడుగా నిలిచిన పవన్ కళ్యాణ్:** ప్రముఖ సినీనటుడు, జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రస్తుత రాజకీయాల్లో ఓ సంచలనం. ఆయన ఏది చేసినా వివాదమే. దానికో లెక్క ఉంటుంది. మొత్తం మీద ఆయన రూటే సెపరేటు. నిన్న మొన్నటి వరకు రాష్ట్ర శాసనసభలో ఒక్క సీటూ లేకుండానే ఆనాటి అధికార పార్టీ వైసీపీకి టార్గెట్ అయ్యాడు. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ప్రధానమంత్రి మోదీ మొదలు ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు- అందరికీ తల్లో నాలుకయ్యారు. రాజకీయమంతా తన చుట్టూతా తిప్పుకునే స్థాయికి ఎదిగారు. టీడీపీని ఎన్డీఏ దరి చేర్పించడం మొదలు ప్రస్తుతం బీజేపీని కేంద్రంలో నిలబెట్టేంత వరకు అంతా తానై రాజకీయం నడిపించారు. విప్లవకారుడే అవతారం నుంచి వీర భక్త సనాతునిగా మారిపోయారు. హిందూ ధర్మ పరిరక్షణలో పవన్ కళ్యాణ్ ఇప్పుడు బీజేపీ వాళ్లను మించిపోయారంటే అతిశయోక్తి కాదు. ఇందుకు ఆయన సెప్టెంబర్ 20న ఇచ్చిన ప్రకటనే రుజువు. జాతీయ స్థాయిలో సనాతన ధర్మ రక్షణ బోర్డు కావాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. దానిపై ఇప్పుడు సర్వత్రా చర్చ సాగుతోంది.

**సాదాసీదా కానిస్టేబుల్ కొడుకుగా...** ఒక సాదాసీదా కానిస్టేబుల్ కుమారుడుగా, కింది నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన మెగాస్టార్ తమ్మునిగా సినీ రంగ ప్రవేశం చేసిన పవన్ కళ్యాణ్ ఆవేశపరుడనే వ్యాఖ్యలూ లేకపోలేదు. 2007లో కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసినపుడు ఆయనో విప్లవకారుడు. అర్జెంటైనా మార్క్సిస్టు విప్లవకారుడు చేగువేరా తనకు ఆదర్శం అని ప్రకటించుకున్నారు. ఆ తర్వాత మన్యం విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు మార్గమే తన మార్గమన్నారు. తన సోదరుడు చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసిన తర్వాత 2014 మార్చిలో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ (జేఎస్పీ)ని స్థాపించారు. ఓట్లు, సీట్లు తనకు ముఖ్యం కాదని ప్రజా సంక్షేమమే తన ధ్యేయమని ప్రకటించుకున్నారు. ఉత్తరాంధ్రలోని ఉద్దానంలో ప్రబలిన కిడ్నీ వ్యాధుల సమస్య సహా అనేక అంశాలపై విస్తృతంగా అధ్యయన చేయించారు. ప్రభుత్వాలను కదిలించారు. 2014 ఎన్నికలలో పోటీ చేయకూడదని నిర్ణయించుకుని ఆంధ్రప్రదేశ్ లో టిడిపి-బిజెపి కూటమి విజయానికి ప్రచారం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి రాజధాని రైతుల సమస్యలపై గళం విప్పారు. ఆ పార్టీతో తెగతెంపులు చేసుకుని 2019లో కమ్యూనిస్టు పార్టీలతో కలిసి పోటీ చేశారు. ఒకసీటు గెలిచినా ఆ ఎమ్మెల్యే ఆనాటి అధికార పార్టీ వైసీపీలో కలిసిపోవడంతో ఆయనతో పాటు ఆయన పార్టీకి చట్టసభలో ప్రాతినిధ్యం లేకుండా పోయింది.

**తుదికంటా పోరాటమే ధ్యేయంగా దూసుకెళ్తూ..:** తుదికంటా పోరాటమే తన ధ్యేయమని ప్రకటించుకున్న పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై పోరుకు పిలుపిచ్చి ముందుకు సాగారు. సినిమాలో విలన్లపై విజయం సాధించడానికి ఎటువంటి పోరాటాలు చేస్తాడో అలాగే పవన్ కళ్యాణ్ రాజకీయ వేదికలపైనా అదే ఆవేశం, ఆక్రోశంతో చెలరేగిపోయేవారు. ఈ 55 ఏళ్ల నటుడు రాజకీయవేత్తగా మారారు. పవన్ కళ్యాణ్ "పవర్ స్టార్" అని నిరూపించుకున్నారు. 2024 ఎన్నికల్లో తన జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని సీట్లను 100 శాతం స్ట్రైకింగ్ రేటుతో చరిత్ర సృష్టించారు. పోటీ చేసిన మొత్తం 21 అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాలను గెలుచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఓ సంచలనం అయ్యారు.

**పవన్ ప్రస్థానం నల్లేరుపై నడకేమీ కాదు...:** సినిమా వేరు నిజజీవితం వేరు. రాజకీయాల్లో ఆయన నడకేమీ నల్లేరు పై బండిలాంటిది కాదు. 2014 మార్చి 14న రాష్ట్రం విడిపోయినపుడు ఆయన రాజకీయ ప్రయాణం మొదలైంది. ఆయన ఎక్కడికి వెళ్లినా వేలాది మంది యువతీ యువకులు కేరింతలు కొట్టేవారు. యువత ఉర్రూతలూగే ప్రసంగాలు చేసేవారు. తానొక వ్యక్తిగాదు శక్తినని పదేపదే చెప్పడంతో ఆయన వెనకేదో శక్తి ఉందన్న విశ్వాసం రాష్ట్రప్రజల్లో కలిగేలా చేశారు. అందువల్లనే ఏమో వైసీపీ నాయకత్వం ఆయన్ను టార్గెట్ చేసింది. "రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ ఓ బలమైన శక్తిగా ఎదుగుతాడని ముందుగా జగన్ నాయకత్వంలోని వైసీపీ గుర్తించింది. అందుకే ఆయన్ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసింది. దాన్నే ఆయుధంగా మలుచుకున్న పవన్ కళ్యాణ్ అన్ని సామాజిక వర్గాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి 2024 ఎన్నికల్లో అజేయ శక్తిగా మారాడు" అని పవన్ కళ్యాణ్ సన్నిహితుడొకరు చెప్పారు.

**జనసేనాని సిద్ధాంతమేమిటంటే..!** జనసేన పార్టీని పెట్టినప్పుడు పవన్ కళ్యాణ్ తన ప్రధాన లక్ష్యాలేమిటో స్పష్టం చేశారు. ప్రభుత్వ పనితీరును, వ్యవస్థలలో అవినీతిని ప్రశ్నించడం, ప్రజల ప్రాథమిక హక్కులను పరిరక్షించడం జనసేన సిద్ధాంతాలుగా ప్రచారం చేశారు. భిన్న కులాలతో కలివిడిగా ఉండడం, మత వివక్ష లేని రాజకీయాలు, భాషా వైవిధ్యాన్ని గౌరవించడం, తెలుగుప్రజల సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడడం, ప్రాంతీయ ఆకాంక్షలకు అనుగుణంగా జాతీయ వాదం, అవినీతిపై అలుపెరగని పోరాటం, పర్యావరణాన్ని పరిరక్షించడం తన ధ్యేయాలుగా చెప్పుకొచ్చారు.

**మానవతావాదమే పవన్ కళ్యాణ్ సిద్ధాంతం ..** మనిషిలో మార్పు సహజం. 2014 నాటి పవన్ కళ్యాణ్ కి 2019 నాటి పవన్ కళ్యాణ్ కి చాలా తేడా ఉంది. విప్లవ సిద్ధాంతాల నుంచి ఆయన క్రమేణా మారుతూ వచ్చినట్టు ఆయన ప్రసంగాలు చెబుతాయి. తాను మధ్యేవాద మార్గాన్ని విశ్వసిస్తానని, అతివాద, మితవాద సిద్ధాంతాల మధ్య సమతుల్యత ఉండేలా చూస్తానని పవన్ కళ్యాణ్ చెప్పేవారు. దానికనుగుణంగా పవన్ కళ్యాణ్ తానో సిద్ధాంతాన్ని సృష్టించుకున్నారు. "చాలా మందికి పవన్-ఇజం ఏమిటో అర్థం కాలేదంటుంటారు. వారికి నా సమాధానం ఒక్కటే. నా –ఇజం మానవతావాదం అని చెబుతాను." అంటారు పవన్ కళ్యాణ్. సనాతన ధర్మాన్ని అనుసరిస్తానని అయితే ఇతర మతాలను కూడా గౌరవిస్తానని ఆమధ్య పవన్ కళ్యాణ్ చెప్పారు.

**నిజం పలకడమే పవన్ కళ్యాణ్ నైజం:** జనసేనను పెట్టినపుడు తనది 15 ఏళ్ల ప్రణాళిక అని పవన్ కళ్యాణ్ చెప్పారు. "రాజకీయాల్లో తానేమి చేయాలనుకుంటున్నానో స్పష్టత ఉంది. డబ్బు బలం లేకుండా ఎన్నికల్లో గెలిచి ప్రజలకు చూపించాలని కోరుకుంటున్నా. అందువల్ల గెలుపోటములను పట్టించుకోను" అని ఆనాడే పవన్ కళ్యాణ్ కుండబద్దలు కొట్టారు. 2019 తరువాత పవన్ కళ్యాణ్ లో చాలా మార్పు వచ్చింది. "వైఎస్ఆర్‌సిపి హయాంలో జగన్ రాష్ట్రానికి ఎలాంటి మేలు చేయడం లేదని పవన్ కళ్యాణ్ గ్రహించారు. వైఎస్సార్‌సీపీ వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా నిరోధించేందుకే ఆయన మళ్లీ ఎన్డీఏలో చేరారు.

**జగన్ విముక్త ఆంధ్ర' నినాదంతో ..** "జగన్ నుంచి రాష్ట్రాన్ని రక్షించండి" అనే నినాదంతో ఓటర్లను ఏకీకృతం చేయడానికి పవన్ కళ్యాణ్ ప్రయత్నాలు ప్రారంభించారు. 2020 ప్రారంభం నుంచి టీడీపీతో ఓ పక్క మంతనాలు సాగిస్తూనే ఆంధ్రాలో బీజేపీతో కూడిన కూటమిని ఏర్పాటు చేసే ప్రయత్నాలు మొదలుపెట్టి.. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్కామ్ లో చంద్రబాబు అరెస్టుతో దాన్ని సక్సెస్ చేశారు. కమ్మ, కాపు వర్గాలతో పాటు ఇతర బీసీ వర్గాలను ఏకం చేసి– "జగన్ ను ఓడించకపోతే నా పేరు పవన్ కళ్యాణే కాదనే" మాటను నిజం చేశారు.

**తనను తాను తగ్గించుకున్న వాడు...** కొందరు ఎంత ఎత్తు ఎదిగినా తగ్గే ఉంటారు. అది భారతీయ సమాజంలోనే ఉంది. పవన్ కళ్యాణ్ కూడా ఆ మాదిరే తన పార్టీకి వచ్చిన సీట్లను తగ్గించుకుని వాటిని బీజేపీకి ఇచ్చి తాను పదేపదే చెప్పే "తనను తాను తగ్గించుకున్న వాడు హెచ్చింపబడును" అనే బైబిల్ సూక్తిని పాటించారు.

**సనాతన ధర్మాన్ని కోరుతున్న: పవన్ ..**అధికారంలోకి వచ్చాక పవన్ కళ్యాణ్ పూజలు, పునస్కారాలు ఎక్కువ అయ్యాయనే దానికి నిదర్శనమే ఇప్పుడు ఆయన ధరిస్తున్న వేషధారణ.. పాటిస్తోన్న విధానాలని చెప్పాలి. ఈ నేపథ్యంలో తిరుమల లడ్డూ వివాదం తెరపైకి వచ్చింది. తిరుమల శ్రీవారి ప్రసాదంలో జంతువుల కొవ్వు ఉందన్న బయటకు వెల్లడికావడం పవన్ కళ్యాణ్ తీవ్రంగా కలత చెందారు. కల్తీ నెయ్యికి సంబంధించి జగన్ ప్రభుత్వం నియమించిన టీటీడీ ట్రస్ట్ బోర్డు సమాధానం చెప్పాలని ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు.

**సనాతన ధర్మరక్షణ బోర్డు డిమాండ్:** అంతటితో ఆగకుండా ఇంకో అడుగు ముందుకు వేసి "మొత్తం భారతదేశంలోని దేవాలయాలకు సంబంధించిన అన్ని సమస్యలను పరిశీలించడానికి జాతీయ స్థాయిలో 'సనాతన ధర్మ రక్షణ బోర్డు'ని ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. జాతీయ స్థాయిలో విధాన నిర్ణేతలు, మత పెద్దలు, న్యాయవ్యవస్థ, పౌరులు, మీడియా ఈ వ్యవహారాన్ని చర్చించాలి. 'సనాతన ధర్మాన్ని' కాపాడడానికి మనందరం కలిసి రావాలని నేను భావిస్తున్నాను' అని పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దీంతో ఆయన మరోసారి తెరపైకి వచ్చారు. దీనిపై దేశవ్యాప్తంగా పవన్ వ్యాఖ్యలకు మద్దతు పలుకుతూ హర్షం వెల్లువెత్తుతోంది.

# కళ్ళం ఉపాధ్యాయుడికి డాక్టరేట్

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** కళ్ళం హరనాధరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు అసిస్టెంట్ ప్రొఫెసర్, బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగంలో పనిచేస్తున్న శ్రీను నాయక్ అనే అధ్యాపకునికి అన్నామలై విశ్వవిద్యాలయం పి హెచ్ డి రీసెర్చ్ డిగ్రీ ప్రధానం చేశారని కళాశాల డైరెక్టర్ డా!! ఎం ఉమాశంకర రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతను" ఇంపాక్ట్ ఆఫ్ ఈ- వాలెట్ యూసేజ్ డ్యూరింగ్ పోస్ట్ కోవిడ్ పాండమిక్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్" అనే అంశం పై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఈ రీసెర్చ్ డిగ్రీ పూర్తి చేయడానికి డా!! ఆర్ నారాయణ గుప్తగారు, అన్నామలై విశ్వవిద్యాలయ సంచాలకులు గా మరియు డా!!! ఆర్ మహేష్ , అన్నా విశ్వవిద్యాలయం వారు బాహ్య సంచాలకులు గా వ్యవహరించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి ఎస్ బి రెడ్డి, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఇర్షాద్ కెరీర్ గైడెన్స్ విభాగాధిపతి డా!!! పి ఎల్ మాధవరావు తదితరులు పి ఎచ్ డి డిగ్రీ పొందిన శ్రీను నాయక్ ను అభినందించారు.



## 26 న జనసేనలో చేరనున్న కిలారు వెంకట రోశయ్య

(మొదటిపేజీ తరువాయి)

నాయకులు జనసేన తీర్థం పుచ్చుకోనున్నారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కిలారు రోశయ్యకు, గ్రీన్ సిగ్నల్ రోశయ్యతో పాటు ఆయన అనుచరులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పొన్నూరు నియోజకవర్గానికి చెందిన కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకులు కూడా జనసేన పార్టీలో చేరేందుకు నిర్ణయం ఇందులో పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని మండలాలకు చెందిన పలువురు కిలారు సన్నిహితులు ఉన్నారు . 2019లో అనూహ్యమైన పరిస్థితిలో వైకాపా నుండి పొన్నూరు అసెంబ్లీ టికెట్ దక్కించుకున్న కిలారు విజయం సాధించి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2024 లో పొన్నూరు నుంచి రోశయ్య తిరిగి మళ్ళీ పోటీ చేయాలని భావించినా గ్రాఫ్ బాగోలేదని కారణం చెప్పి రోశయ్యకు పొన్నూరు టికెట్ ఇవ్వడానికి అప్పటి సీఎం వైయస్ జగన్ నిరాకరించారు. అయితే రోశయ్యకు 2024 లో గుంటూరు పార్లమెంటు నుంచి వైయస్సార్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాన్ని వైఎస్ జగన్ కల్పించారు. తప్పని పరిస్థితిలో పార్టీ ఆదేశాలను పాటిస్తూ అయిష్టంగానే గుంటూరు పార్లమెంట్ నుంచి ఆయన పోటీ చేశారు. ఈ ఎన్నికలు రోశయ్య ఓటమిపాలయ్యారు. అప్పటినుంచి వైసిపి కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. గత నెలరోజుల క్రితం ఆయన వైయస్సార్ పార్టీ కి రాజీనామా చేశారు. అప్పటినుంచి ఆయన జనసేన పార్టీలో చేరి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రచారం సాగింది. ప్రముఖ సినీ నటులు మెగాస్టార్ చిరంజీవి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో కిలారు రోశయ్యకు మంచి అనుబంధం ఉంది. 2009లో ప్రజారాజ్యం పార్టీ తరఫున. తెనాలి అసెంబ్లీ నుంచి రోశయ్య పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఈ కారణంతో మెగాస్టార్ చిరంజీవి కుటుంబంతో ఆయనకు మంచి అనుబంధం ఏర్పడింది. 2019లో పొన్నూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కిలారు ఎక్కడా కూడా పవన్ కళ్యాణ్ ను విమర్శించడం కానీ, జనసేన పార్టీని కించపరిచే విధంగా మాట్లాడినట్లు దాఖలాలు లేవు. ఈ పరిస్థితి లో ఆయన చేసిన పార్టీలో చేయడానికి బాగా కలిసొచ్చిందని పలు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. దీంతో పాటు ఆయన అడుగుజాడల్లో నడిచిన పలువురు పొన్నూరు నియోజకవర్గం లోని వైకాపా నాయకులు కూడా పెద్ద ఎత్తున జనసేన పార్టీలో చేరుతున్నట్లు తెలుస్తోంది. ఈనెల 26న పార్టీలో చేరుతున్న సందర్భంగా రోశయ్య అనుచరులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు.

**26న జనసేనలో చేరనున్న పలువురు వైసిపి నేతలు**

జనసేన పార్టీలో చేరేందుకు వైసీపీ మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు సన్నద్ధమయ్యారు. ప్రకాశం జిల్లాకు చెందిన సీనియర్ వైసీపీ నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి, పొన్నూరు మాజీ ఎమ్మెల్ కిలారి రోశయ్య, జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను జనసేనలో చేరనున్నారు. ఈ నెల 26వ తేదీన మంగళగిరిలో నిర్వహించే కార్యక్రమంలో వీరు జనసేనలో చేరుతారు. ఇప్పటికే వీరు ముగ్గురూ వేర్వేరుగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో సమావేశమయ్యారు. పార్టీలో చేరికపై చర్చించారు. అదే రోజు విజయనగరం జిల్లాకు చెందిన వైసీపీ నేతలు అవనపు విక్రమ్,, డా. అవనపు భావన జనసేనలో చేరతారు. వైసీపీ యూత్ జోనల్ ఇంఛార్జ్ గా అవనపు విక్రమ్ ఉన్నారు. డా. భావన విజయనగరం, పార్వతీపురం జిల్లాల డి.సి.ఎం.ఎస్. చైర్ పర్సన్ గా ఉన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, ప్రకాశం జిల్లాకు చెందిన డా.యాదాల అశోక్ బాబు, నాగులుప్పలపాడు జడ్.పి.టి.సి. డా.యాదాల రత్నభారతి పార్టీలో చేరనున్నారు. విజయవాడ, గుంటూరు, తిరుపతి నగర పాలక సంస్థల నుంచి పలువురు కార్పొరేటర్లు జనసేన కండువా వేసుకొంటారు. శనివారం మధ్యాహ్నం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్ తో కిలారి రోశయ్య, కంది రవిశంకర్ సమావేశమయ్యారు. ఆనంతరం సామినేని ఉదయభాను భేటీ అయ్యారు.

## వి.ఐ.టీ-ఏ.పిలో ఘనంగా నాల్గవ స్నాతకోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

డాక్టర్జి. విశ్వనాథన్ మాట్లాడుతూ విఐటి–ఏపి విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. విఐటి విశ్వవిద్యాలయం అకడమిక్ ఎక్సలెన్స్ను పెంపొందించడం మరియు భవిష్యత్ నాయకులను రూపొందించడంలో అంకితభావానికి కలిగి ఉందని అన్నారు. ఈ స్నాతకోత్సవం 2024 బ్యాచ్ విద్యార్థులు ప్రదర్శించిన కృషి, సంకల్పం మరియు స్థితిస్థాపకతకు స్నాతకోత్సవం నిదర్శనంగా నిలుస్తుందని తెలియచేసారు. శంకర్ విశ్వనాథన్ (విఐటి వైస్ ప్రెసిడెంట్), కాదంబరి ఎస్ విశ్వనాథన్ (విఐటి అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్), డాక్టర్ఎస్.వి. కోటా రెడ్డి (విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్), డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి (రిజిస్ట్రార్), డాక్టర్ ఎన్. మధుసూధన రావు (డీన్, అకాడెమిక్స్) , డాక్టర్ ఖాదీర్ పాషా (డిప్యూటీ డైరెక్టర్, స్టూడెంట్ వెల్ఫేర్), విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవంలో క్లాస్ ఆఫ్ 2024 చెందిన 1665 మంది పట్టభద్రులు డిగ్రీ పట్టాలను అందుకున్నారు మరియు 19 మంది బంగారు పతకాలు మరియు 109 మంది ర్యాంకులు సాధించారు.

## నియోజకవర్గ స్థాయిలో ఆటల పోటీలు ప్రారంభం

**తెనాలి టౌన్ న్యూస్:** మండల మరియు నియోజకవర్గ స్థాయి వాలీబాల్ కబడ్డీ పోటీలను, స్థానిక ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎన్ హై స్కూల్ నందు, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్.కాలేదా నసీమా, మరియు మండల తహసీల్దార్ కెవి.గోపాలకృష్ణ ప్రారంభించారు. పాఠశాల పూర్వ విద్యార్థులైన ఈదర వెంకట పూర్ణచంద్, గాలి రవి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించబడినవి. కార్యక్రమానికి ఎన్.ప్రసూనాదేవి సభ అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా విచ్చేసిన తహసిల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ, పాఠశాలల్లో ఆటలు విద్యార్థికి ఎంతో ఆరోగ్యకరమైనవని, మంచి వాతావరణంలో ఈ పోటీలు ఏర్పాటు చేయబడినవని ప్రశంసించారు. పాఠశాల పూర్వ విద్యార్థి ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ ఆటల్లో గెలుపు, ఓటమి లను సమానంగా తీసుకోవాలని సూచించారు.

## భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వైసీపీ నేతలు వ్యవహరించారు : ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా వైసీపీ నేతలు వ్యవహరించారని నరసరావుపేట టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు దుయ్యబట్టారు. నరసరావుపేటలోని టీడీపీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే చదలవాడ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో తిరుపతిలో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. దేవుడి మీద ప్రేమ లేని వ్యక్తిని జగన్ వైసీపీ అధ్యక్షునిగా వున్నారని పేర్కొన్నారు. టీటీడీ లడ్డులో స్వచ్ఛమైన ఆవు నెయ్యిని మాత్రమే వాడాలని భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా వైసీపీ నేతలు వ్యవహరించారని మండిపడ్డారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ విషయంలోఎంతో సిగ్గుపడాలని తెలిపారు. తప్పు చేసిన వ్యక్తులు ఎంతటి వారినైనా కూటమి ప్రభుత్వం విడిచిపెట్టదని చెప్పారు. నరసరావుపేటలో ఉన్న బిర్యానీ సెంటర్ లలో కల్తీ నూనె వాడుతున్నారని, కల్తీ నూనె వాడుతున్న హెూటళ్లపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

## వరద బాధితులకు ఆర్థిక సాయం..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** వరద బాధితుల సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ కు నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత డాక్టర్ నెల్లూరి రమేష్, టిడిపి సీనియర్ నాయకులు పూనాటి శ్రీనివాసరావు, పమిడిపాడు గ్రామస్తుల సహకారంతో రూ 5 లక్షలు చెక్కును వరద భాదితుల సహాయార్థం శనివారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు ని కలిసి అందజేశారు.

## బిర్యానీ హోటల్స్‌పై ఎమ్మెల్యే చదలవాడ సంచలన కామెంట్స్..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట బిర్యాని హోటల్స్‌పై నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. బిర్యాని హెూటల్ నిర్వాహకులు కల్తీ నూనె వాడుతున్నారన్నారు. పెద్ద పెద్ద బోర్డు పెట్టి భోజన ప్రియులను ఆకర్షిస్తున్నారని పేర్కొన్నారు. నరసరావుపేటలో నాలుగు బిర్యాని సెంటర్లు కల్తీ నూనెతో పాటు, కల్తీ చికెన్‌తో బిర్యాని వండి ప్రజలకు అమ్ముతున్నారని ఆరోపించారు. పేట ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎక్కడ పడితే అక్కడ బిర్యాని తినవద్దని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు చెప్పటం పెను సంచలనం కలిగించింది.

## ఐసీడీఎస్ అధ్వర్యంలో ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు

**నూజండ్ల, మేజర్ న్యూస్ :** మండలం పాత కొత్తపాలెంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రాజెక్టు సీడీపీఓ అనురాధ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లబ్ధిదారుల (తల్లులు)కు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ ఛైర్స్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్ వైజర్స్ చేతుల మీదుగా అంగన్వాడీ కార్యకర్త గాయత్రీ బహుమతులు ఆందజేయించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణీ లకు, బాలింతలకు పోషక ఆహారాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, మహిళా పోలీసు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గీతాంజలిలో మహావందనం



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేటలో గల గీతాంజలి స్కూల్ నందు మహా వందనం కార్యక్రమం ప్రారంభించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే జీవీ సర్టిఫికేట్‌లు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పార్సల్ డైరెక్టర్ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంధకారంలో "ఐనవోలు"





- చీకట్లలో బిక్కుబిక్కు మంటున్న ప్రజలు - వెలగని వీధిలైట్లు...
- పట్టించుకోని అధికారులు

**నూజండ్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఐనవోలు గ్రామం అంధకారాన్ని తలపిస్తుంది. గ్రామంలో విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ గ్రామంలో ఉన్న వీధిలైట్లు పనిచేయకపోవటంతో రాత్రులు చిమ్మ చీకట్లలో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వ్యక్తి గత అవసరాలు, వ్యవసాయ అవసరాలు నిమిత్తం రోడ్లపైకి రావాలన్నా, పిల్లలు ట్యూషన్లకు వెళ్లిరావాలన్నా చీకటిలో బిక్కుబిక్కుమనే పరిస్థితి నెలకొంది. వీధిలైట్లు నిర్వహణను పర్యవేక్షించాల్సిన పంచాయితీ కార్యదర్శి, మండల అధికారులు కనీసం గ్రామం వైపు కన్నెత్తి చూడకపోవటంతో గ్రామ ప్రజలు చీకటిలో విలవిల్లాడుతున్నారు. గ్రామ బీసీకాలనీలోని నీలంపాటి అమ్మవారి గుడివద్ద బజారు, చింతం కొండయ్య బజారు, కమ్మవారిబజారు, యాదవులు బజారు, ఎస్సీ గృహసముదాయాలు ఉన్న ప్రాంతంలో ఉన్న విద్యుత్ లైట్లు అన్నీ వెలగటం లేదు. మెయిన్ రోడ్డులోనూ ఇదే పరిస్థితి. మరికొన్ని చోట్ల ఒకటి అర లైట్లు వెలుగుతున్నా, అత్యధికలైట్లు మరమ్మత్తులకు గురయ్యాయి. సుమారు నెలరోజుల నుండీ గ్రామంలో అంధకారంలో ఉండగా అధికారులు ఎవరూ పట్టించుకోవటం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. తక్షణమే చర్యలు తీసుకొని విద్యుత్ లైట్లు పునరుద్ధరించాలని కోరుతున్నారు. అధికారులు స్పందిస్తారో లేదో చూడాలి.

## సంక్షోభంలో కూడా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**గత ప్రభుత్వంలో జగన్ చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం చిన్నా భిన్నమైంది**



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని అమరావతి మండలం ఉంగుటూరు లింగాపురం గ్రామాలలో శనివారం స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని వంద రోజుల పాలన విజయాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ వందరోజుల పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలు భవిష్యత్తులో అమలు చేయనున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించడం "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.ఇబ్బందులను అధిగమిస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేసేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఇప్పటికే డీఎస్సీ నోటిఫికేషన్,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పెన్షన్ల పెంపు,ఉచిత ఇసుక పంపిణీ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో చేసిన పనులు రాబోవు రోజుల్లో చేయనున్న పనుల పై శ్వేత పత్రాన్ని విడుదల చేస్తాం అని తెలిపారు. రానున్న ఇరవై సంవత్సరాలలో నియోజకవర్గంలో చేపట్టనున్న పథకాల పై ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తాం అన్నారు. గత ప్రభుత్వంలో టిడిపి నాయకులు కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారి పై న్యాయపరంగా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. వారంలో ఒకరోజు ప్రతి మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్ర స్థాయిలో సమస్యలను పరిష్కరిస్తాం అన్నారు. ప్రభుత్వమే ప్రజల ఇంటికి వెళ్లి సమస్యలను పరిష్కరించేలా పని చేస్తున్నాం అని తెలిపారు.గ్రామ సభల ద్వారా గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి ప్రభుత్వ నాయకులు, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఎమ్మెల్యేతో సమస్యల సత్వర పరిష్కారం

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు**



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** స్థానిక ఎస్సీ కాలనీ రామాలయం వీధిలో 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం శిథిలావస్థకు చేరి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని పలుమార్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేయగా స్పందించిన విద్యుత్ శాఖ నాలుగు నెలల క్రితం స్తంభాన్ని ఏర్పాటు చేసి కనెక్షన్ ఇవ్వకుండా వదిలేశారు. సదరు విషయాన్ని స్థానికుడు గోగులపాటి వెంకటేశ్వర్లు సమస్యల సత్వర పరిష్కార వేదిక అయిన డయల్ యువర్ ఎమ్మెల్యేకు సమస్యను వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రవీణ్ కార్యాలయం విద్యుత్ శాఖ ద్వారా 48 గంటల్లోగా స్తంభానికి సర్వీస్ వైర్లు ఏర్పాటు చేయించి దీర్ఘకాలికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరింపజేశారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రవీణ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నూజెండ్లలో "ఇది మంచి ప్రభుత్వం"





**నూజెండ్ల మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. "ఇది మంచి ప్రభుత్వం" 2వ రోజు కార్యక్రమం నూజండ్ల గ్రామంలో శనివారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం" అని అనిపించుకుంటుందన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే "అన్న క్యాంటీన్లు", యువత భవిష్యత్తుకు "మెగాడీఎస్సీ" ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ వద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుం దన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు,వినుకొండ పరిశీలకులు మానుకొండ శివ ప్రసాద్ మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, సెంట్రర్ ఆంధ్ర కో కన్వీనర్ నిశ్శంకరావు శ్రీనివాసరావు, జనసేన పార్టీ సమన్వయకర్త నాగ శ్రీను రాయల్, ప్రభుత్వం అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల మనోభావాలను దెబ్బతీసిన వైసీపీ

- గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి
- తిరుపతి లడ్డు అపవిత్రతపై ఆవేదన
- తిరుమల పవిత్రతను దెబ్బ తీసే కుట్ర చేసిన జగన్‌రెడ్డి అంటూ ఆగ్రహం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజల మనోభావాలతో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆటలాడారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. తిరుమల లడ్డును అప్పటి వైసిపి ప్రభుత్వం కల్తీ చేయడంపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం ఓ పత్రిక ప్రకటనని ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న కూడా ప్రజల మనోభావాలను కాపాడి వారి సంప్రదాయాలను గౌరవించాలని వీటికి భిన్నంగా ఎవరైనా ప్రవర్తిస్తే భగవంతుని ఆగ్రహానికి గురికాక తప్పదని గళ్ళా మాధవి తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రతను దెబ్బతీసే విధంగా గతంలో అధికారంలో ఉన్న జగన్ రెడ్డి ప్రయత్నిస్తూనే ఉన్నాడని గళ్ళా మాధవి తెలిపారు. ముఖ్యమంత్రి హోదాలో తిరుమల కి వెళ్ళినప్పుడు జగన్ రెడ్డి టీటీడీ డిక్లరేషన్ అడిగితే అధికారమదంతో ఇవ్వకుండా హిందూ మనోభావాలను దెబ్బతీశాడని, అన్యమతస్థులుగా ఉన్న వై.వి సుబ్బారెడ్డి, భూమాన కరుణాకర్ రెడ్డిని టిటిడి చైర్మన్ లుగా నియమించారని, అప్పటి చైర్మన్ గా ఉన్న వై.వి సుబ్బారెడ్డి సతీమణి జగన్ రెడ్డి రక్షక గోవిందా అంటూ, వెంకటేశ్వర స్వామిని కించపరిచే విధంగా నినాదాలు చేసిన విషయం ప్రజల ఎవరు మర్చిపోలేదని, తిరుమలకు ముఖ్యమంత్రి హోదాలో సతిసమేతంగా వెళ్తారని, కానీ జగన్ రెడ్డి ఎప్పుడైనా తన సతీమణి భారతి రెడ్డితో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారా, పట్టు వస్త్రాలైన దంపతులుగా సమర్పించారా అని గళ్ళా మాధవి ప్రశ్నించారు. అధికారంలో వచ్చిన నాటి నుండి వైసిపి మూకలు జగన్ రెడ్డి డైరెక్షన్లో ఆలయాల మీద దాడులు శ్రీరాముడి విగ్రహ తలను వధించటం నాటినుండి రథాలను తగలబెట్టడం, విజయవాడ కనకదుర్గమ్మ రెండు సింహాలను మాయం చేయటం వరకు ఈ జగన్ రెడ్డి చేయని పాపాలు లేవని గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో శ్రీవాణి ట్రస్ట్ పేరుతో నిధులను పక్కదారి పట్టించారని, వైసీపీ ఎమ్మెల్యేలు ఇష్టానుసారం సిఫార్సులేఖలను, ఇచ్చి సామాన్య భక్తులకు దర్శన భాగ్యానికి దూరం చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తిరుపతి లడ్డుకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది భక్తులు లడ్డు కళ్ళకు అద్దుకొని వాటిని పరమ పవిత్రంగా భావిస్తుంటారు అటువంటి లడ్డును కల్తీ చేసి గొడ్డు కొవ్వును కలిపాడు అంటే భక్తుల విశ్వాసాన్ని ఈ జగన్ రెడ్డి ఎంత తీవ్రంగా దెబ్బతీశాడు. తిరుపతి లడ్డు అపవిత్రమైన సమాచారంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారని కొన్నిచోట్ల నిరసనలు వ్యక్తం అవుతున్నాయని సమగ్ర విచారణ జరిపి వీటికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని భక్తుల మనోభావాలను తిరుమల పవిత్రను కాపాడాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజల తరఫున ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## ముగిసిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అవగాహన కర్యక్రమం..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు, అంతర్జాతీయ కార్మిక సంస్థ సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సార్ట్ యువర్ బిసినేస్ అనే ప్రోగ్రాం ద్వార నూతనంగా వ్యాపారం చేయాలనుకున్న యువతీ యువకులకు ఉచిత శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. కార్యక్రమంలో భాగంగా వ్యాపారం ప్రారంభించాలనుకున్న యువతీ యువకులకు బ్యాంకుల నుండి ఋణాల ఏవిధంగా పొందాలి. కావాల్సిన ధ్రువ పత్రాలు, నమోదు చేసుకోవలసిన వివరములు ప్రభుత్వం అందిచే రాయితీ ఋణాలు గురించి తెలియజేశారు. అలాగే నూతనంగా వ్యాపారానికి ఎదురయ్యే సమస్యలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కే సంజీవరావు, మాస్టర్ ట్రైనర్, బాలకృష్ణ రాజు, హేమాద్రి, కాలేజీ ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ అనుమతులపై విచారణ వేగవంతం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ అనుమతులపై విచారణను గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీనివాసులు వేగవంతం చేశారు. గుంటూరు నగరంలోని గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ నిర్మాణంపై వివిధ మీడియాల్లో వచ్చిన కథనాలపై పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి శనివారం. కమిషనర్. క్షేత్ర స్థాయి పరిశీలన జరిపారులితనిఖీలో నగరపాలక సంస్థ నుండి భవన నిర్మాణం కోసం తీసుకున్న అనుమతులు, జరుగుతున్న నిర్మాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. త్వరలో అపార్ట్మెంట్ నిర్మాణంపై వచ్చిన ఆరోపణలు, మీడియా కథనాలపై వాస్తవ నివేదిక అందిస్తామని కమిషనర్ పోలీస్ శ్రీనివాసులు తెలిపారు.

## ఇంటింటికి "ఇది మంచి ప్రభుత్వం"కరపత్రాల పంపిణీ



**పెద్దకూరపాడు, మేజర్ న్యూస్ :** వందరోజుల కూటమి పాలనలో అనేక విజయాలు సాధించామని దానిని ఈ మంచి ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు. మండల కేంద్రమైన పెదకూరపాడు లో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అత్తిమల్ల రమేష్ ఆధ్వర్యంలో శనివారం క్లస్టర్ ఇంచార్జ్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరి తో కలిసి పెదకూరపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు.కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు పరుస్తామన్నారు. దీపావళి కానుకగా మహిళలకు ఉచిత సిలిండర్ అందించి కట్టెల పోయి నుండి విముక్తి కల్పిస్తామన్నారు. రివర్స్ పాలన అందించిన వైకాపాకు 11 సీట్లు కేటాయించి వర్గాల ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నేతలు బూతు కన్వీనర్ మోహిద్దీన్ బచ్చ, మీరావలి, జంగాల ప్రసాదు, కమలేష్, తాళ్లూరి రమేష్, కూరపాటి కోటయ్య తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తాం: డాక్టర్ విద్య



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల పరిధిలోని 20 గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపడుతున్న కార్మికులకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఈనెల 23న (సోమవారం) పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ విద్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో వైద్య నిపుణులు పాల్గొని వివిధ రుగ్మతలతో బాధపడుతున్న పారిశుద్ధ్య కార్మికులకు ఈసీజీ రక్త పరీక్షలు, బీపీ షుగర్ వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తా రన్నారు. పారిశుద్ధ్య కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విద్య కోరారు.

## విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



**వినుకొండ, మేజర్ న్యూస్ :** విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో వారి భవన ఆవరణలో అప్పరాజు. రాజేష్, కృష్ణవేణిల కుమారుడు చి॥ రేయాన్ష్ శర్మ పుట్టినరోజు సందర్భంగా వారి తాత,బామ్మ లు అప్ప రాజు రామలింగేశ్వరరావు సుబ్బలక్ష్మి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి రాజకీయవేత్త, రక్తదాన అవార్డు గ్రహీత పివి. సురేష్ హాజరై ప్రారంభించారు. అనంతరం చి॥రేయాన్ష్‌ను ఆశీర్వదించారు. అనంతరం భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నటువంటి పలు సేవా కార్యక్రమాలు గూర్చి వివరించారు. కార్యక్రమంలో జి.నాగేంద్రుడు, పి.రాము, అవ్వారు కోటేశ్వరరావు, పి.నారాయణ, బాలాజీ సింగ్, వై.వి.సుబ్బయ్య శర్మ, దీక్షితులు, కృష్ణమూర్తి, వి.హనుమంతరావు, రాఘవయ్య, ఎం.వి.శర్మ, వెంకటేశ్వరరావు, గోపి, దుబ్బల దాసు తదితరులు పాల్గొన్నారు.

## వారానికి రెండు గంటలు పరిశుభ్రత కోసం పని చేయాలి : హెచ్.ఎం.రమణ



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** సంవత్సరానికి 100 గంటలు వారానికి రెండు గంటలు పరిశుభ్రత కోసం పనిచేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సంకల్పానికి కట్టుబడి ఉండాలని జడ్పీ హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు కాకాని వెంకట రమణ అన్నారు. స్వచ్ఛత ఈసేవ, స్వభావ స్వచ్ఛత.. సంస్కార స్వచ్ఛతపై విద్యార్థులకు చిత్ర లేఖనం, వ్యాసరచన పోటీలను శనివారం నిర్వహించినట్లు జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్ని బాబు తెలిపారు. పెదకూరపాడులోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆంధ్ర ప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ గుంటూరు వారి సౌజన్యంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో 8వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛత ఈసేవ,స్వభావ స్వచ్ఛత.. సంస్కార స్వచ్ఛత లపై వ్యాచరచన,డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతల వివరాలను వెల్లడించారు. చిత్రలేఖనం సీనియర్ విభాగంలో షేక్ ఆసిఫా,జి.లక్ష్మీ భార్గవి, రాహీల, ఎం.విజయ లక్ష్మి, జూనియర్ విభాగంలో పి.ఉమాదేవి,షేక్ అఫ్రిన్,షేక్ నౌషీన్,వ్యాసరచన పోటీలలో షేక్ రిహాన,షేక్ అఫ్రిజ,షేక్ ఆసిఫాతబ్సన్, బి.మరియరాణిలు విజేతలుగా నిలిచినట్లు హెచ్ ఎం వెంకటరమణ తెలిపారు.వీరికి ప్రశంసా పత్రాలతో పాటు ప్రోత్సాహక బహుమతులను కూడా అందించనున్నట్లు జన చైతన్ సమితి నిర్వాహకులు వివరించారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జీవీ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఇది మంచి ప్రభుత్వం" 2వ రోజు కార్యక్రమం నూజండ్ల గ్రామంలో శనివారం ప్రారంభించగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం" అని అనిపించుకుంటుం దన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే "అన్న క్యాంటీన్లు", యువత భవిష్యత్తుకు "మెగాడీఎస్సీ" ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ వద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, వినుకొండ పరిశీలకులు మానుకొండ శివ ప్రసాద్, జనసేన పార్టీ సమన్వయకర్త నాగ శ్రీను రాయల్, జనసేన నాయుకులు నిస్సంకర శ్రీనివాసరావు అధికారులు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ జిల్లా ఉపాధ్యక్షులుగా కమలారామ్



**వినుకొండ, మేజర్ న్యూస్ :** నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటి కరెక్షన్ బ్యూరో ఆఫ్ ఇండియా పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులుగా అప్పాయింట్మెంట్ లెటర్‌ను శాసనసభ్యులు జీవి ఆంజనేయులు చేతులమీదుగా శ్రీ కమలారామ్ అందుకున్నారు. కమలారామ్ ను అభినందించిన ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు మాట్లాడుతూ కమలారం చేసిన సేవలకు గుర్తింపుగా పదవులు దక్కుతున్నాయని ఆయన నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక నాయకులు , జాషువా సమాఖ్య సభ్యులు, కవులు, కళాకారులు వారికి అభినందనలు తెలిపారు.

## ఈ-పంట నమోదు చేసుకున్న రైతులకు ఈ-కేవైసి తప్పనిసరి

- ఏవో సుగుణా బేగం



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** ఈ-పంటలో నమోదు చేసుకున్న రైతులందరూ తప్పనిసరిగా ఈ-కేవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి సుగుణా బేగం షేక్ తెలిపారు. మండల కేంద్రమైన నూజెండ్ల రైతు సేవా కేంద్రంలో జరుగుతున్న ఈ-కేవైసి, ఈ-పంట నమోదుని ఆమె పర్యవేక్షించారు. వాస్తవ సాగుదారులకు మేలు కలిగేలా ఈ- పంట నమోదులో రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణలు తీసుకొచ్చిందని, పంటను అమ్ముకోవడానికే పరిమితం కాకుండా, సాగు ఉత్పాదకాలు, పంట రుణాలు, సున్నా వడ్డీ, పెట్టుబడి రాయితీ, పంటల బీమా, పంట నష్టపరిహారం వంటి ఏ లబ్ధి పొందాలన్నా ఈ-పంట నమోదుతో పాటు ఈ-కేవైసి వివరాలు ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతు సేవా కేంద్రాలలోని వీఏఏ/వీహెచ్ఏల ద్వారా ఈ నెల 23వ తేదీలోపు ఈ-కేవైసీ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జి. మౌనిక,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుంజయపురంలో పౌష్టికాహారోత్సవాలు



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అని మండలంలోని మృత్యుంజయపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నందు ఐసిడిఎస్ సిడిపిఓ ఎం.అనురాధ ఆధ్వర్యంలో సూపర్వైజర్ ఎం. నాగరాజ కుమారి మరియు గ్రామ సర్పంచ్ శీలం ఏడుకొండలు సమక్షంలో తల్లులకు పౌష్టికాహారం గురించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఎలా పొందాలో వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ నాయకులు వడ్లమూడి గాలయ్య, పనిదపు గాలయ్య,వీఆర్వో యోగయ్య, సర్వేర్ కృష్ణ, డాక్టర్ గోపి, అంగన్వాడీ కార్యకర్తలు ఎం.జయశౌర్య, టి.కోటమ్మ, ఆశ వర్కర్లు పద్మావతి, శ్రీదేవి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశేష ప్రతిభ అవార్డును పొందిన చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బానాయుడు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల పరిష్కారంలో విశేష కృషి చేసి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన చిలకలూరిపేట గ్రామీణ సిఐ సుబ్బానాయుడును శుక్రవారం రాత్రి అభినందించి గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బానాయుడును నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రంధాలయంలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలు



**ఈపూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఈపురు శాఖా గ్రంథాలయంలో గురజాడ అప్పారావు 162వ జయంతి వేడుకలు గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మూఢనమ్మకాలు, మూఢవిశ్వాసాలు, దురాచారాలు, సమాజాన్ని పట్టిపీడిస్తున్నప్పుడు తన రచనలతో ప్రజలను చైతన్యపరిచేందుకు ఉద్యమించిన నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు అని తెలిపారు.ప్రజలందరికీ అర్థమయ్యే వాడుక భాషల్లో రచనలను చేసి సమాజంలోని రుగ్మతలను పారదోలెందుకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు. విద్యార్థులకు దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించి,పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నోటు పుస్తకాలను బహుమతులుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# 'ఇది మంచి ప్రభుత్వం'తో పేదలకు ఎంతో మేలు

### టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, షేక్ కరీముల్లా



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశాలతో పట్టణంలోని ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం శనివారం చేయడం జరిగింది ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో వందరోజు పరిపాలనలో పేదలకు అన్నా క్యాంటీన్ పున ప్రారంభించడం పెన్షన్లు పెంచటం మొదలైనవి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టటం ప్రజలు ఎంతో ఆనందపడే విశేషం. బడుగు బలహీన వర్గాల వారి కోసం ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ప్రజలకి అన్ని విధాలుగా సహాయం చేస్తూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఉంది అనే భరోసా ఇస్తూ వంద రోజులు పరిపాలన ఎంతో సంతోష వాతావరణం నెలకొంది.గత ఐదు సంవత్సరాలలో జగన్మోహన్ రెడ్డి లాంటి దుర్మార్గున్ని గెలిపించుకొని ఎన్ని ఇబ్బందులకు గురయ్యాము ఎన్ని బాధలు పడ్డాము మాటల్లో చెప్పలేము ఇలాంటి దుర్మార్గులు అధికారంలోకి రాకూడదని కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకున్నాం. 100 రోజు పరిపాలనలో మా కోసం నిత్యం కృషి చేసే నాయకులను గెలిపించుకున్నాం మాకు అన్ని విధాలుగా ప్రభుత్వం తరఫున సహాయం చేస్తూ అండగా నిలబడుతూ అభివృద్ధి చెందే విధంగా కార్యక్రమాలు చేపట్టటం ఎంతో ఆనందంగా ఉంది అంటూ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈరోజు పట్టణంలోని ప్రతి ఒక్క ఇంటి దగ్గరికి వెళ్లి 100 రోజులు పరిపాలన ఎలా ఉంది ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది అని ప్రజల్ని వివరాల అడిగి తెలుసుకుని ప్రజల ఆనంద సంతోషం మాటలను మాటల్లో చెప్పలేని ఆనందం వాళ్ళ కళ్ళల్లో చూసాము అంటూ మాట్లాడిన టిడిపి నాయకులు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# "బొర్రా అప్పారావు"ని నమ్మొద్దు

- పిల్లవాడి ఆరోగ్యానికి ఆర్థిక సాయం చేసి.. ఆ డబ్బులు తిరిగి ఇవ్వమని వేధించారు.
- తాడువాయి లక్ష్మి వేధింపులు భరించలేకే నా భార్య ఆత్మహత్య చేసుకుంది.
- ఇలాంటి చీడపురుగులను ఏరి పారేయాలి
- జనసేన అధినేత పవన్ కు బహిరంగ లేఖ రాసిన ఉప్పు కోటేశ్వరరావు



**సత్తెనపల్లి రూరల్ , మేజర్ న్యూస్ :** నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొర్రా అప్పారావుని నమ్మొద్దని, ఇలాంటి చీడపురుగులను ఏరి పారేయాలని నకరికల్లు మండల ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు కోటేశ్వరరావు ఆరోపించారు. శనివారం ఈ అంశానికి సంబంధించి ఆయన మాట్లాడిన వీడియో పాత్రికేయులకు పంపించి, సామాజిక మాధ్యమాలను ఆయన పోస్ట్ చేశారు. ఆయన వీడియోలో మాట్లాడుతూ సుమారు 8 నెలల క్రితం నా కొడుక్కి ఆరోగ్యం బాగాలేకపోతే మా మండల జనసేన పార్టీ అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి, సత్తెనపల్లి జనసేనపార్టీ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు ద్వారా లక్ష రూపాయలు ఆర్థికంగా సహాయం చేయించింది. ఆ తర్వాత అప్పారావు పార్టీకి రాజీనామా చేసి, స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసేటప్పుడు నన్ను ఆ కార్యక్రమానికి రమ్మని లక్ష్మి పిలిచింది. పార్టీ అయితే వస్తానని ఇలా అయితే రానని చెప్పాను. ఆ తర్వాత అప్పారావు నామినేషన్ ని వెనక్కి తీసుకున్నాక మళ్ళీ లక్ష్మి నా దగ్గరకి వచ్చి నువ్వు లక్ష రూపాయిలు ఇవ్వాలసిన పనిలేదు. రేపు ఎన్నికలప్పుడు నువ్వూ నీ మనుషులు అంబటి రాంబాబుకి పనిచేస్తే చాలని అడిగింది. నేను చచ్చినా అలా చేయను, పవన్ కల్యాణ్ చెప్పినట్లు కూటమికే పనిచేస్తానని చెప్పాను. ఆ తర్వాత కూడూ రెండు మూడు సార్లు ఒత్తిడి చేసింది. అయినా నేను వినకపోవడంతో నీకు ఇచ్చిన లక్ష రూపాయలు ఇచ్చెయ్యమని అడిగింది. నేను వీలు చూసుకుని ఇస్తానన్నాను. ఒక నెల క్రితం నేను మా ఇంట్లో లేని సమయంలో వచ్చి నా భార్యని తిట్టి డబ్బులడిగింది. డబ్బులివ్వకపోతే నా మొగుడి దగ్గర, అప్పారావు దగ్గర పడు.. అని అసభ్యంగా తిట్టింది. ఈ దూషణ అవమానభరంతో నా భార్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. నకరికల్లు పోలీసు స్టేషన్ లో కేసు పెట్టాను. దాని నెంబరు 140/2024. కేసు పెట్టి నెలరోజులు దాటినా ఇంతవరకు ముద్దాయిల్ని అరెస్టు చేయలేదు. లక్ష్మిని అప్పారావే దాచిపెట్టాడు. ఎన్ని లక్షలైనా సరే లక్ష్మిని కాపాడతానని అంటున్నాడు. పోలీసుల్ని, రాజకీయనాయకుల్ని డబ్బుతో ఆకట్టుకుని లక్ష్మిని రక్షిస్తున్నాడు.

**అప్పారావు రాజకీయనాయకుడే కాదు. పక్కా వ్యాపారస్థుడు.**

కావున పవన్ కళ్యాణ్ ఇలాంటి చీడపురుగుల్ని ఏరిపారేసి పార్టీని, నాలాంటి జనసైనికుల్ని కాపాడాలంటూ, నా కుటుంబానికి న్యాయం చేయవలసిందిగా నకరికల్లు జనసేనపార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఒప్పుకోటేశ్వరావు బహిరంగ పవన్ కళ్యాణ్ కి లేఖ రాశారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన పాత్రికేయులకు పంపించారు.

**బొర్రా అప్పారావు వివరణ**



ఉప్పు కోటేశ్వరరావు చేసిన ఆరోపణలు అవాస్తవమని నియోజవర్గ జనసేన సమన్వయకర్త అప్పారావు వివరించారు. కోటేశ్వర రావు కుమారుడికి ఆర్థిక సహాయం చేసిన మాట వాస్తవమేనని, ఇదంతా జనసేన మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిందన్నారు. లక్ష్మికి, కోటేశ్వరరావుకి మధ్య ఆర్థిక లావాదేవీల విషయం నాకు తెలియదన్నారు. కోటేశ్వరావు చెప్పుడు మాటలు ఇలాంటి ఆరోపణ చేస్తున్నాడని ఈ సరైన పద్ధతి కాదని బొర్రా వివరించారు.

# గ్రామ గ్రామాన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



ఈపూరు మేజర్ న్యూస్:రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అన్ని గ్రామంలో టిడిపి పార్టీ నాయకులు అధికారులు కలిసినిర్వహించడం జరిగింది. కొండ్రుమట్లపాలెం, కొండ్రముట్ల, ఉప్పరపాలెం, అంగులూరు, బొగ్గరం, ముప్పాళ్ళ, ఊడిచర్ల తదితరుల గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.తొలత మండల టిడిపి నాయకులు, అధికారులతో కలిసి గ్రామాల్లోని గడపగడపకు తిరిగి గడిచిన వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించి పాంప్లెట్ల రూపంలో ఇంటింటికి పంచడం జరిగింది. పెన్షన్ల పెరుగుదల, ఉచిత విసుక విధానం గురించి ప్రజలకు వివరించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి, గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జగ్గారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు, శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఆదేశాను సారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.గడచిన వంద రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.అవ్వ తాతల పెన్షన్ మూడు వేల నుండి నాలుగు వేలకు, వికలాంగుల పెన్షన్ నాలుగు వేల నుండి ఆరు వేలకు, లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు, యువత భవిష్యత్తుకు మెగాడీఎస్సీ ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు,వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుం దన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు బల్ల రమేష్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తిరుమలశెట్టి బాలయ్య, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు నర్రా కిషోర్, గోపువారి పాలెం సర్పంచ్ గోనుగుంట్ల శ్రీనివాసరావు, కాటన్ కోటేశ్వరరావు,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా కళాశాలలో సీబీసీ హిందీ పక్షోత్సవాలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మాతృభాషపై పట్టు సాధిస్తే హిందీ భాష నేర్చుకోవడం సులభమవుతుందని గుంటూరు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూని కేషన్ (సీబీసీ) క్షేత్ర ప్రచార అధికారి ఆర్ రమేశ్చంద్ర అన్నారు. సీబీసీ ఆధ్వర్యంలో గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలలో జరిగిన హిందీ పక్షోత్సవాల సందర్భంగా జరిగిన వివిధ పోటీలలో విజేతలకు ఆయన బహుమతులు, సర్టిఫికెట్లు బహుకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, హిందీ భాష నేర్చుకుంటే విద్య, ఉపాధి అవకాశాలు మెరుగవు తాయని తెలిపారు. మాతృభాష తెలుగు, అధికార భాష హిందీ రెండు కళ్ల వంటివని చెప్పారు. రెండు భాషల మధ్య వున్న సమానాలు, అంతరాలను రమేశ్చంద్ర వివరించారు. హిందీని అధికార భాషగా రాజ్యాంగ నిర్మాణ



సంఘం 1949 సెప్టెంబరు 14 వతేదీన చేసుకున్న చారిత్రక నిర్ణయ నేపధ్యాన్ని, హిందీ భాష నేర్చుకోవడానికి వున్న వివిధ సాధనాలను, అవసరాలను కూడా ఆయన వివరించారు. ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఆర్. జ్యోత్స్న కుమారి మాట్లాడుతూ వివిధ భాషలతో వున్న భారత దేశాన్ని ఏకత్రాటి మీదకు తీసుకు వచ్చే సాధనమే హిందీభాష అని చెప్పారు. హిందీ పక్షోత్సవాలలో భాగంగా ఉత్సాహంగా వివిధ హిందీ పోటీలలో పాల్గొన్న విద్యార్థినులను ఆమె అభినందించారు. హిందీ భాషను అధికార భాషగా ప్రకటించడం వెనుకగల లక్ష్యాలను, భారత రాజ్యాంగ కమిటీ నిర్ణయాలను, హిందీ భాష ప్రచారానికి కళాశాల ద్వారా చేస్తున్న ప్రయత్నాలను కళాశాల హిందీ విభాగపు అధ్యాపకురాలు డాక్టర్ కె.విజయ కుమారి వివరించారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ ధాత్రి కుమారి, ఉర్దూ అధ్యాపకులు ఎస్.కె. ఖాదర్ బాషా, హిందీ పక్షోత్సవాల సందర్భంగా గుంటూరు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, గీతాలాపన పోటీలలో కళాశాల హిందీ విద్యార్థినులు పాల్గొన్నారు. పోటీల విజేతలకు సీబీసీ అధికారి రమేశ్చంద్ర బహుమతులు, ప్రాతినిధ్య సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమ అనంతరం కళాశాల విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

## సమస్యల పరిష్కారానికి పటిష్టమైన కార్యాచరణను రూపొందించండి : లోక్ సత్తా



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి పటిష్టమైన కార్యాచరణను రూపొందించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ కోరారు. చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన నూతన కమిషనర్ పతి శ్రీహరి బాబు ఆ దిశగా ప్రయత్నం చేయాలని కోరారు. పట్టణంలో ప్రధానంగా అనేక ప్రాంతాలలో రోడ్లపై గుంతలు ఏర్పడి వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. విజయ బ్యాంక్ సెంటర్ నుండి ఆర్ వి ఎస్ సి వి ఎస్ హై స్కూల్ కు వచ్చే రోడ్డులో రెండు పెద్ద గుంతలు ఏర్పడినవని, పట్టణంలోని సాంబశివ నగర్ నుండి సింగ్ నగర్ కు వెళ్లే మార్గం అంతా గుంతలమయమై ద్విచక్ర వాహనాలు, ఆటోలు అదుపుతప్పి కాలువల్లోకి వెళు తున్నాయని అన్నారు. పట్టణంలో అనేక ప్రాంతాల్లో ఇటువంటి ప్రమాదకరమైన గుంతలను రిపేరు చేయుటకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. పట్టణంలో నిర్దేశించిన పార్కింగ్ స్థలం ఒక్కటైనా లేని ఏకైక మున్సిపాలిటీ చిలకలూరిపేట అని అన్నారు. లక్షకు పైగా ద్విచక్ర వాహనాలు, 40 వేలకు పైగా కార్లు ఉన్నా, బయటకొస్తే ఎక్కడ పెట్టాలో తెలియక రోడ్లపైనే పెట్టుకునే పరిస్థితి కొనసాగుతుందని, తద్వారా రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. చిలకలూరిపేట పట్టణ పరిసర ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల కారణంగా గత ఐదు సంవత్సరాలలో 200 మంది పైగా చనిపోయారని, అనేకమంది క్షతగాత్రులై దీర్ఘకాలంగా అంగవైకల్యాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. పెరిగిపోయిన వాహనాల రద్దీని క్రమబద్ధీకరించుటకు, రోడ్డు ప్రమాదాల నివారణకు చిలకలూరిపేట నేషనల్ హైవే పై నాలుగు ప్రాంతాలలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ ను ఏర్పాటు చేయుటకు అనుమతులు వచ్చిన సాంకేతిక కారణాలను సాకుగా చూపి ఏర్పాటు చేయలేకపోయారని అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు గతంలోనే తన ఎంపీ ఫండ్స్ నుండి నిధులు కేటాయిస్తాను అని హామీ ఇచ్చిన వాటిని సాధించుటలో వెనుకబాటుకు గురయ్యారని అన్నారు. కనుక, నూతన కమిషనర్ చిలకలూరిపేట పుర ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు..

## బీసీలకు 33 శాతం రిజర్వేషన్‌పై బాలయ్య హర్షం



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** బీసీ లకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం పై తెలుగు దేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. మండలంలోని దాచేపల్లిలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కినపల్లి బాలయ్య ఆధ్వర్యంలో శుక్రవారము సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కేబినెట్ సమావేశంలో బీసీ లకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలో బీసీ లను గుర్తించి వారి అభివృద్ధికి పాటు పడేది ఒక్క తెలుగుదేశం పార్టీ యే అన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల పక్షపాతి అని, బీసీల అభివృద్ధే ధ్యేయంగా ఆయన కృషి చేస్తారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు నాయుడు. బీసీ లకు తన ప్రభుత్వం హయంలో పెద్ద పీట వేస్తామని, వారి అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలోనే రాష్ట్రంలో బీసీ లకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఆయన ప్రతిపాదించడం, దానికి మంత్రివర్గం ఆమోదం తెలియచేయడం రాష్ట్రంలోని బీసీలకు శుభపరిణామం అన్నారు. అలాగే గురజాల నియోజక వర్గంలో ఎంఎల్ఏ యరపతినేని శ్రీనివాసరావు కూడా బీసీలకు తగిన ప్రాధాన్యతను ఇస్తారాన్నారు. గతంలో కూడా ఆయన నియోజక వర్గంలోని బీసీలకు రాష్ట్ర స్థాయిలో పలు పదవులు ఇప్పించారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొమ్మనబోయిన నాగరాజు, వేముల కృష్ణ, బండ్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సదస్సుకు తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు




**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చి దగ్గర నుండి వాహనాలలో మాదిగల ఆత్మీయ సదస్సుకు బయలుదేరడం జరిగింది. కార్యక్రమం మాదిగ ఉద్యోగుల సమైక్య నియోజకవర్గ ఉపాధ్యక్షులు మాచర్ల బుజ్జి జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. తెనాలిలో జరుగుతున్న మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మన వినుకొండ నుంచి ఎమ్మార్పీఎస్ మరియు మాదిగ ఉద్యోగుల సమైక్య నాయకులు సదస్కు బయలుదేరి వెళ్లడం జరిగింది ఈరోజు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్న తెనాలి పట్టణంలో వ్యవసాయ మార్కెట్ మార్కెట్ నందు జరుగు సదస్సుకు వినుకొండ నియోజకవర్గ నుండి వందలాది మంది కార్యకర్తలు బయలుదేరు వెళ్ళటం జరిగింది ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల నియోజకవర్గ ఉపాధ్యక్షులు మాచర్ల బుజ్జి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చందోలు నాగవల్లి గౌరవ అధ్యక్షులు గూడూరి నవీన్ కుమార్ ఎగ్జిక్యూటివ్ నెంబర్లు కాకాని అప్పారావు కే సురేష్ మరియు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పందుల కన్ని ఆనంద్ రమేష్ శ్యాం కుమార్ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బుదాల సాగర్ పుట్టినరోజు వేడుకలు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఘనంగా టిడిపి నాయకులు బుదాల సాగర్ బాబు పుట్టిన రోజు వేడుకలు పట్టణం లో ఘనంగా జరిగాయి. ముందుగా శాసనసభ్యులు జీవి ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం మిత్రులు, అనుచరులు, స్థానిక బస్టాండ్ సెంటర్ నందు భారీ కేక్ కట్ చేయించి, వితంరాజు పల్లె లో వున్న విభిన్న ప్రతిభావంతులు యొక్క బధిరుల పాఠశాల నందు నందు అన్నదానం ఏర్పాటు చేసి, అక్కడినుంచి గుమ్మడి వృద్ధాశ్రమం నందు అక్కడి వృద్ధులకు కూడా భోజనాలు ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి కార్యక్రమాలు నిర్వించనున్నట్లు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జాషువా పద్యానికి పట్టాభిషేకం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**మాజీ శాసనసభ్యులు లింగంశెట్టి ఈశ్వరరావు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఈనెల 22 నుంచి మహాకవి జాషువా జయంతి వారోత్సవాల్లో భాగంగా నేడు జాషువా పద్యానికి పట్టాభిషేకం కార్యక్రమం జరుగుతుందని మాజీ శాసనసభ్యులు లింగంశెట్టి ఈశ్వరరావు తెలిపారు. శనివారం ఉదయం నగరంపాలెంలోని మహాకవిజాషువ విగ్రహం వద్ద నేటి కార్యక్రమం జాషువా పద్యానికి పట్టాభిషేకం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ జాషువా పద్యానికి పట్టాభిషేకం పేరుతో 22వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలోని అన్నమయ్య కళావేదికలో జాషువా పద్యానికి పట్టాభిషేకం అంశం పై మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అధ్యక్షతన విశిష్ట అతిథిగా అనంతపురం కేంద్రీయ విశ్వ విద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గరికపాటి గురజాడ ప్రసంగించాలున్నట్లు తెలిపారు. ఈ సభలో దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టిపోతు మస్తానయ్య, ఎం.జె.ఎస్.ఎస్ అధ్యక్షులు ఇరపాటి మోహన్‌రావు పిరపాటి మోహనరావు, సాహితీ పరిశోధకులు పారా అశోక్, కవి, నాటక ప్రయోక్త డాక్టర్ దేవరపల్లి ప్రభుదాస్ పాల్గొంటారని వివరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, మాదా రాదా, జాన్ బాబు, న్యాయవాది జిలాని, రాజపుత్ర సత్యం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని వేడుకల్లో అపశృతి

**శావల్యాపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని పొట్లూరు గ్రామ సమీపంలో అద్దంకి బ్రాంచ్ కెనాల్ వద్ద జరిగిన వినాయక నిమజ్జనం వేడుకల్లో ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ లేళ్ల లోకేశ్వర రావు తెలిపిన కథనం ప్రకారం బాపట్ల జిల్లా, సంతమాగులూరు మండలం, మిల్లి కళ్ళు గ్రామానికి చెందిన కెల్లంపల్లి ప్రతాప్(40) వినాయక విగ్రహాన్ని కాలువలో పడేసే సమయంలో తాను కూడా కాలువలో దూకాడు. ఈ క్రమంలో కాలువలను నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో గల్లంతయినట్లు ఎస్ఐ తెలిపారు. రెవెన్యూ,పోలీస్ సిబ్బంది సారథ్యంలో గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టి మృతహాన్ని వెలికి తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు.

## విద్యార్థులు పుస్తకాలు మోసే కూలీలు

**గోడౌన్ నుంచి పాఠ్యపుస్తకాలను విద్యార్థులచే తరలిస్తున్న ఉపాధ్యాయులు**

**చోద్యం చూస్తున్న మండల విద్యాధికారులు**



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు విని శ్రద్ధగా చదువుకోవాల్సిన విద్యార్థులు.. మధ్యాహ్న సమయంలో మండుటెండలో బాల కార్మికులుగా కనిపించారు. పుస్తకాల కట్టలు గోడౌన్ నుంచి ఆటోలో వేసుకొని తరలిస్తూ కూలీలుగా మారిపోయారు. విద్యార్థులు పాఠశాలలో సమయములో తరగతి గదిని విడిచి ఎందుకు బయటకు వచ్చారని ఆరా తీయగా.. సెకండ్ సెమిస్టర్‌కు సంబంధించిన పాఠ్యాంశ పుస్తకాలను పట్టణంలోని పాత కేంద్రీయ విద్యాలయంలోని ఒక గది (గోడౌన్ )లో భద్రపరిచారు. మండల విద్యాధికారులు ఆయా పాఠ్యాంశాలను అన్ని పాఠశాలలకు పంపిణీ చేయడంలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీసుకొచ్చి వారిచే ఆ బరువులు మోయిస్తూ కనిపించారు. అక్కడే ఉన్న బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని విషయం అడగగా గోడౌన్ నుంచి ఆయా పాఠశాలకు పుస్తకాలు ను తీసుకెళ్లేందుకు పిల్లలు వచ్చారని తెలిపారు. వీడియో తీస్తుండగా కొంతమంది ఉపాధ్యాయులు పిల్లలను లోపలికి పంపించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లలే కదా అనే చులకన భావంతో ఇలాంటి పనులు చేయిస్తున్నారు. కార్పొరేట్ స్కూల్లో పిల్లలచే ఇలాంటి పనులు చేయిస్తారా..? బాల కార్మిక వ్యవస్థ ను నిర్మూలించాలని విద్యాశాఖ ప్రకటనలు చేస్తూ... బడిలో పిల్లలతో ఇలాంటి పనులు చేయించుకోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి భవిష్యత్తు ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు

# తెనాలి నీరు తెనాలికే, శీతల పానీయాల కంపెనీకి వద్దు

## తెనాలి పట్టణ మరియు పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం విజ్ఞప్తి

**తెనాలి మేజర్ న్యూస్:** కృష్ణా పశ్చిమ కాలువ నుండి,తెనాలి పట్టణానికి మంచినీటి సరఫరా జరిగే పైపులైను నుండి శీతల పానీయాల కంపెనీ ఐన కోకా-కోలా కంపెనీకి అక్రమంగా నీటి కేటాయింపులకు నిరసనగా, ది తెనాలి పట్టణ మరియు పరిసర ప్రాంతా అభివృద్ధి సంఘం వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత 15 సంవత్సరముల క్రితం, కేంద్ర ప్రభుత్వం వారు సుమారు 80 కోట్ల రూపాయలతో మంచినీటి సరఫరా పథకాన్ని, మంజూరు చేశారు గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు మంచినీటి కనెక్షన్లు ఇవ్వకుండా ప్రజలే నీటి కనెక్షన్లు తీసుకోవట్లేదు అంటూ ప్రచారం చేశారు. కోకా కోలా కంపెనీకి నీటిని కేటాయింపులకు వ్యతిరేకంగా మా సంఘం కోర్టులో దావా వేయగా గత ప్రభుత్వం వారు హడావుడిగా కొన్ని కనెక్షన్లు మంజూరు చేశారు. ఈ పని నిమిత్తం సుమారు 6 కోట్ల రూపాయలు మున్సిపాలిటీ సొమ్ము ఖర్చు చేశారు. అప్పటి ప్రతిపక్ష నాయకుడు మాజీ ఎమ్మెల్యే కి, అనేకసార్లు విన్నవించిన కోకాకోలా కంపెనీకి నీటి. సరఫరా ఆపే ప్రయత్నం చేయలేదు. అంతేకాకుండా గత ప్రభుత్వ హయాములు 200 కోట్ల రూపాయలు నీటి కనెక్షన్లకే కేటాయింపులకి. విడుదలైన పట్టించుకోకుండా దుర్వినియోగం చేశారు. కావున స్థానిక శాసనసభ్యులు మరియు మంత్రి నాదెండ్ల



మనోహర్. జోక్యం చేసుకొని కోకా కోల కంపెనీకి నీరు ఇచ్చే మున్సిపాలిటీ తీర్మానాన్ని రద్దు చేయాలని తెనాలి కేటాయించిన నీరు తినాలికే చెందేటట్లు చేయాలని కోరుకుంటూ ది తెనాలి పట్టణ మరియు పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం అధ్యక్షులు దర్శి శివ కోటేశ్వరరావు, సభ్యులు అబ్దుల్ ఆరిఫ్ రావూరి శివశంకరరావు అబ్రహం లింకన్ సోమయ్య శాస్త్రి. పోవూరి రామ్మోహన్రావు, యనమదల రమేష్ బాబు, సాతులూరు రాజేష్, లక్కరాజు చిరంజీవి పాల్గొన్నారు.

## జైన్ హై స్కూల్ విద్యార్థులకు ముఖ్యమంత్రి ప్రశంసలు

**గుంటూరు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** పదవ తరగతి 20 24 పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ స్థాయిలో ఉత్తీర్ణత పొందిన జైన్ హై స్కూల్ విద్యార్థులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసల జల్లు కురిపించారు ఆయా విద్యార్థులను అభినందించారు. జైన్ హై స్కూల్ డైరెక్టర్ ఎం.డి . మున్ను, స్కూల్ ప్రిన్సిపల్ కనకదుర్గలు విద్యార్థులతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రిని శనివారం క్యాంపు కార్యాలయంలో కలిశారు. షేక్ రఫీ 586 మార్కులు, జి .వెంకట చరిష్మా 567 మార్కులు, కే బాను ప్రసాద్565 మార్కులు, సిహెచ్ భాగ్యలక్ష్మి 564 మార్కులు, ఎం. శశాంక్ 560 మార్కులు, జి చరణ్ తేజ 556 మార్కులు, షేక్ ముస్కాన్ 555 మార్కులు, ఎం. భవ్య 555 మార్కులు, వై. భార్గవి 554 మార్కులు, షేక్ .అక్రమ్ హుసేని రెహాన్ 552 మార్కులు, షేక్ నసీమా 550 మార్కులు, పి. అర్షియా సుల్తానా 550 మార్కులు చొప్పున 2024 ఎస్ ఎస్ సి పరీక్షలలో అత్యుత్తమ స్థాయిలో మార్కులు సాధించారు. ఆయా విద్యార్థులను, స్కూల్ డైరెక్టర్ ఎం.డి మున్నును, ప్రిన్సిపాల్ కనకదుర్గాలను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. పై తరగతులలో కూడా ఇంకా మంచి మార్కులు సాధించి భవిష్యత్తును బంగారం చేసుకోవాలని ఆయా విద్యార్థులను ముఖ్యమంత్రి దీవించారు. ఆధునిక బోధనతో అద్భుత విజయాలు 20 24 ఎస్ఎస్సి ఫలితాల్లో జైన్ హై స్కూల్ విద్యార్థులు విజయ డంక మోగించారు.

## దివ్యాంగ విధ్యార్థులకు న్యూట్రిషన్ పంపిణీ



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** ఫిరంగిపురం మండలం లోని అమీనాబాద్ మరియు వేములూరుపాడు గ్రామ పరిధిలోని దివ్యాంగ విద్యార్థులకు ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం సహాయం నగదు పంపిణీ కార్యక్రమం అమీనాబాద్ గ్రామములో జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులకు న్యూట్రిషన్, ట్రావెలింగ్ నిమిత్తం అలవెన్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ ల్యాంప్ సంస్థ డైరెక్టర్ సాల్మన్ పాల్ , బి ఆర్ సి స్కూల్ కమిటీ సభ్యులు బత్తుల రమేష్, ల్యాంప్ కోఆర్డినేటర్ మంగయ్య ,షేక్ బాజీ పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత.. విష్ణు



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రత ను ప్రతి ఒక్కరూ బాధ్యతతీసుకోవాలని మేరికపూడి పంచాయతీ కార్య దర్శి విష్ణువర్ధన్ రావు తెలిపారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఫిరంగిపురం మండలం మేరకపూడి గ్రామంలో శనివారం మొక్కలు నాటారు. విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ పరిశుభ్రత ద్వారా మానసిక శారీరక ఆరోగ్యం ఆనందం పొందవచ్చు అని ఆరోగ్య వంతమైన పౌర సమాజ నిర్మాణమే రాజ్యాంగ లక్ష్యమని స్వచ్ఛత కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛత మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ డ్రైవ్



**ఫిరంగిపురం మేజర్ న్యూస్** ఫిరంగిపురం మండలంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ డ్రైవ్ నిర్వహించారు ఇందులో భాగంగా ఫిరంగిపురంలో గుంటూరు జిల్లా సభ్యత్వం ప్రముఖ మరియు కొక్కెర శ్రీనివాస్ యాదవ్ సహించార్జ ఫిరంగిపురం బిజెపి మండల అధ్యక్షుడు విశ్వనాధుని హరిబాబు ప్రధాన కార్యదర్శి మరియు గుంటూరు జిల్లా బిజెపి ఖజానాధికారి నారాయణ గొర్రె పా టీ చంద్రశేఖర రావు చదలవాడ శ్రీనివాస్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారావు లను కలసి బిజెపి సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహించారు రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వాలు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## హిందువుల మనోభావాలను దెబ్బతీసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.. బీజేపీ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానంలోని లడ్డు ప్రసాదాన్ని జంతు కబేళా నూనె తోటి కల్తీ నెయ్యి తోటి చాప నూనె వంటి వ్యర్థ పదార్థాలతో స్వామి వారి ప్రసాదాన్ని తయారుచేసి హిందువుల మనోభావాలను పూర్తిగా దెబ్బతీసిన గత టీటీడీ పాలకమండలి చైర్మన్ ల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గుంటూరు బీజేపీ ధార్మిక సెల్ కన్వీనర్ ప్రతాప ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం నగరంపాలెం సిఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం బిజెపి అధ్యక్షులు పలమా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యాలని ఒక్కొక్కటిగా బయటికి వస్తున్న విషయాలను మనందరం చూస్తూనే ఉన్నాము. ప్రస్తుతం ప్రపంచంలోనే ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుమల తిరుపతి ఎంతోమంది భక్తులు రోజుకి నిత్యం వస్తూ ఉంటారు అటువంటి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలయమైన తిరుమల తిరుపతి లడ్డుని ఇలా తయారు చేయటం అనేది దుర్మార్గమైన విషయమన్నారు. ఈ విషయాలపై తక్షణమే స్పందించి వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇటువంటి పనులు ఎవరు చేయకుండా ఇటువంటివి పునరావృతం కాకుండా ఉండాలి అంటే ఏవరైతే తప్ప చేశారో వారందరి పైన కఠినమైన సెక్షన్ల ను విధించి వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పదాధికారి కొక్కెర శ్రీనివాస్, పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చరక కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు పద్మనాభం, అప్పిశెట్టి రంగ రావు, కృష్ణ చైతన్య, సాయి రాధ కృష్ణ , శశాంక్, జితేంద్ర గుప్తా, భజరంగ్ దళ్ శరత్,చాపర్ల సురేష్, సుబ్బయ్య,వెంకట రమణ నాయుడు,బాలకృష్ణ,బాడం శ్రీనివాస్ రావు, మోహన్ రెడ్డి,జనసేన ఫణి పాల్గొన్నారు.

## ఎస్.సి.సి. - 'బి'. సర్టిఫికేట్ పరీక్షలలో హిందూ ఫార్మసీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**గుంటూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** స్థానిక అమరావతి రోడ్డునందు గల హిందూ ఫార్మసీ కళాశాల విద్యార్థులు గుంటూరులోని 25(ఏ)బి యన్ ఈ సంవత్సరం 2024 సంవత్సరం మార్చి నెల లో నిర్వహించిన 'బి' సర్టిఫికేట్ పరీక్షా ఫలితాలలో 15 మంది హాజరు కాగా వారిలో 6 గురు ఎ గ్రేడ్ లోను 9 మంది బి గ్రేడ్ లోను ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగ భూషణం తెలియచేశారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎన్ సి సి జూనియర్ కమాండింగ్ ఆఫీసర్ కృష్ణ, హవిల్దార్ చిరంజీవి సర్టిఫికెట్స్ అంద చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ 'బి' సర్టిఫికేట్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉన్నత విద్య ప్రవేశం, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉపాధి పొందటానికి ప్రాధాన్యత ఉంటుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదన రావు, ఎ.ఎన్.ఒ. లెఫ్టినెంట్ సి. హెచ్. అజిత్ టాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. ప్రత్యూష, ఓ.ఎస్.డి. డాక్టర్ పి. సీతారామయ్య పాల్గొని విద్యార్థులకు తమ అభినందనలు తెలియచేశారు.

## బీజేపీ లో చేరిన ముప్పాళ్ళ..



గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ సత్య సాయిబాబా బిజెపి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు సమక్షంలో శనివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి కండువా కప్పి ఆయన్ను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ముప్పాళ్ల గతంలో వివిధ రాజకీయ పార్టీల్లో పని చేయటం జరిగిందని గుంటూరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కూడా గతంలో పనిచేశారని చెప్పు కొచ్చారు. ఈ సందర్భంగా సత్య సాయిబాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్ర మోడీ సారధ్యంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు పనుమా నరేంద్ర కుమార్, కామరాజు దుర్గాప్రసాద్, చరకా కుమార్ గౌడ్, భీమినేని చంద్రశేఖర్, వరికూటి వీర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి: కమిషనర్



**గుంటూరు, మేజర్ న్యూస్:** ప్రజలకు మౌలిక వసతుల కల్పన, సమస్యల పరిష్కార లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పధకాలను అమలు చేస్తుందని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు తెలిపారు. శనివారం స్థానిక రైల్ పేటలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పి.సమత, అధికారులతో కలిసి కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు తొలుత వార్డ్ సచివాలయ ఉద్యోగులతో కలిసి ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల పాలనలో అమలు చేసిన కార్యక్రమాలను తెలియచేస్తూ, అమలు చేసిన కార్యక్రమాలు వివరిస్తూ రూపొందించిన కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేసి మన మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అంటించారు. అనంతరం కమిషనర్ గారు మాట్లాడుతూ పెన్షన్ ల పెంపు, అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం నామమాత్రపు ధరకు అందించడం వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. పర్యటనలో డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, ఎంహెచ్ఓ రామారావు, ఎస్ఎస్ ఆయుబ్ ఖాన్, ఉపా సెల్స పిఓ వేణుబాబు, వార్డ్ సచివాలయ విభాగ సూపరిండెంట్ శివన్నారాయణ, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రతే, మన ఆరోగ్యానికి మూలం



**తెనాలి టౌన్ న్యూస్ :** స్వచ్ఛతా హీ సేవ లో భాగంగా, పురపాలక సంఘ పరిధిలో, పలు వార్డుల్లో, సిబ్బంది, కాల్వలు శుభ్రం చేయుట,శానిటేషన్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు, మునిసిపల్ చైర్మన్, తాడిబోయిన రాధిక తెలిపారు. అలాగే ప్రజలందరు కూడా,ఇంటిచుట్టుపక్కల, పరిసరాలాయందు శుభ్రంగా ఉండేట్లు చూసుకోవాలని, పరిసరాలు శుభ్రంగా ఉంటే, మనం కూడా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భముగా చైర్మన్ రాధికను, వార్డు కౌన్సెలర్ లక్ష్మి లావణ్య, శాలువాతో సత్కరించ్చారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్, పెదలంక లక్ష్మి లావణ్య, పెదలంక వెంకటేశ్వరరావు, మునిసిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది,పలువురు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## తాడేపల్లిలో పరిసరాల పరిశుభ్రత

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో శనివారం పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, టీడీపి నాయకులు పాల్గొన్నారు. సీతా నగరంలో శుభ్రత పరిశుభ్రత పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ పట్టణంలో శుభ్రత పరిశుభ్రతపై స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ భాగ్య స్వాములు కావాలని పిలుపునిచ్చారు. పట్టణంలో డ్రైనేజీల శు భ్రత, మురుగు నీరు వలన కలిగే అనార్థాలపై మరియు బహిరంగ మల మూత్ర విసర్జనపైన ప్రజలకి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలు కుడా తమ పరిసర ప్రాంతాలను శుభ్రపరచుకొని వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు..



# ఇది మంచి ప్రభుత్వం: దేశంలోనే ఆంధ్రప్రదేశను అగ్రగామిగా నిలపాలన్నదే సీఎం లక్ష్యం

- **చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా, వరదల్లో నష్టపోయిన ఇళ్లకు రూ.25 వేల ఆర్థిక సాయం**
- **జగన్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ 100 రోజుల్లో, 85 రోజులు బెంగుళూరులోనే ఉన్నారు.**




**మంగళగిరి మేజర్ న్యూస్:** భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలపాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం అని మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య అన్నారు. శనివారం మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులను పురస్కరించుకున్న సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా మాట్లాడుతూ 100 రోజుల్లో మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో మురుగుకాల్వల్లో మట్టి తీయడం, పేదల కోసం అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం, రోడ్ల వెంబడి ఉన్న చెత్తను తొలగించడంతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, పార్కులను అభివృద్ధి చేయడం వంటి అనేక పనులకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ 2047లో భాగంగా అభివద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించడం కోసం ప్రజల నుండి సూచనలు, సలహాలు, అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందని చెప్పారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కష్టపడుతూ రాష్ట్ర అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి పనిచేస్తున్నారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అధికారంలోకి రాగానే పింఛన్లను రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు పెంచారన్నారు. దివ్యాంగుల పెన్షన్ రెట్టింపు. రూ.3 వేలు నుంచి రూ.6 వేలు, పూర్తి వైకల్యం ఉన్న వారికి రూ.15 వేలకు పెన్షన్‌ను పెంపు చేయడం జరిగిందన్నారు. బీసీలకు స్వయం ఉపాధి కోసం, 40% రాయతీతో, రూ.5 లక్షల వరకు రుణం, ఎస్సీ మహిళలకు రాయితీ రుణాలు. రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు రుణం తీసుకునే వెసులుబాటు కల్పించినట్లు చెప్పారు. ప్రజా రాజధాని అమరావతిలో భూమిలేని కూలీలకు పెన్షన్ మరో ఐదేళ్లకు పొడిగించినట్లు చెప్పారు. అలాగే మెగా డీఎస్సీతో 16437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి తొలి సంతకం చేశారన్నారు. వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం ఇన్ని మంచి పనులు చేసిందని వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్క హామీని అమలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. జగన్ ప్రభుత్వంపై దుష్ప్రచారం 100 రోజుల్లో, 85 రోజులు బెంగుళూరులోనే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె శకుంతల, డిఎల్‌డివో పద్మావతి, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, తోట పార్థసారథి, గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, మల్లవరపు వెంకట్, కాంద్రు శ్రీనివాసరావు, ఆరుద్ర భూలక్ష్మి, వింజమూరి ఆషాబాల, మున్నంగి శివశేషగిరిరావు, వాకా మాధవరావు, పట్టణ దిండ్ల సత్యానందం, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు కార్డు లేకపోయినా గుండెకి ఆపరేషన్



**గుంటూరు మెడికల్:** బెంగాల్ కి చెందిన భైరవదత్తు కూలి పనులు చేసుకుంటూ గుంటూరులో జీవనం సాగిస్తూ ఉన్నాడు ఈ సమయంలో అతనికి చాతి లో నొప్పి కలగగా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని పరీక్షలు చేయించుకున్నారు అయితే డాక్టర్లు వైద్య పరీక్షలు చేసిన తర్వాత గుండెకు సరఫరా చేసే మూడు రక్తనాళాలు మూసుకుపోయాయని వైద్యులు నిర్ధారించారు ఇదే సమయంలో అతనికి రేషన్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డు కూడా లేవు అని సూపర్డెంట్ దృష్టికి సిబ్బంది తీసుకురాగా సూపర్డెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ సహృదయంతో ఆ రోగిని కార్డియో దోరాసిక్ విభాగానికి పంపించగా మూడు రోజుల క్రితం కార్డియో వైద్యులు డాక్టర్ పేరం కుప్పు స్వామి ఆధ్వర్యంలో విజయవంతంగా బైపాస్ ఆపరేషన్ చేశారని ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆయన విలేకరుల సమావేశంలో తెలియజేశారు ఈ ఆపరేషన్లో డాక్టర్ ఎమీబా, డాక్టర్ రామరాజు, డాక్టర్ స్వర్ణలత, పాల్గొన్నారు

## ఉషారాణి మేడం మృతితో ఒక శకం ముగిసింది: జక్కా రవీంద్రనాథ్

**పొన్నూరు మేజర్ న్యూస్:** పొన్నూరు విద్యారంగంలో ఐడియల్ కాన్వెంట్ కు ప్రత్యేక స్థానం ఉందని. ఆ సంస్థ వ్యవస్థాపకులైన ఉషారాణి మేడం మృతితో ఒక శకం ముగిసిందని పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా రవీంద్రనాథ్ అన్నారు. ఈరోజు గుంటూరు లోని ఆమె భౌతికఖాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన జక్కా రవీంద్రనాథ్ మాట్లాడుతూ – పొన్నూరు పరిసర ప్రాంతాల్లోని పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటమే లక్ష్యంగా 48 సంవత్సరాల క్రితం రావులపల్లి సాంబశివరావు – ఉషారాణి చేసిన రూపుదిద్దుకున్న ఐడియల్ కాన్వెంట్ కొన్ని వేల మందికి విద్యాబుద్ధులు నేర్పి జీవితాల్లో ఉన్నతంగా స్థిరపడేలా చేసిందని, నేడు ఐడియల్ విద్యార్థులు దేశవిదేశాల్లో అనేక కీలక పదవులు నిర్వర్తిస్తూ పొన్నూరు ఖ్యాతిని ఖండాంతరాల్లో ఇనుమడింపజేస్తున్నారని. సాంబశివరావు మాస్టారుకి తోడుగా ఉంటూ పాఠశాలను పిల్లల అవసరాలకు ధీటుగా నిర్మించిన ఉషారాణి మేడం మృదుస్వభావి అని, ఓర్పు, సంయమనానికి మారుపేరని, వారి మరణం విద్యారంగానికి తీరని లోటు అని, వారి నిస్వార్ధ సేవలు కోకొల్లలు అని కొనియాడారు.

## సంఘటన జరిగితే పోలీసులకు సమాచారం అందించాలి: ఎస్పీ



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** కళాశాలల్లో, పాఠశాలల్లో ఎలాంటి అనుచిత సంఘటనలు జరిగిన వెంటనే సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కోరారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ శనివారం నగరంలో ఉన్న ప్రైవేటు స్కూల్స్, ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... స్కూల్, కాలేజీల యాజమాన్యాల సభ్యులకు పోలీసు డిపార్ట్మెంట్ అండగా నిలిచి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రైవేటు స్కూల్స్, ప్రైవేటు కాలేజీల్లో ఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉంటే పోలీస్ శాఖకు ముందస్తు సమాచారం అందించాలి అన్నారు. ఈ సందర్భంగా ఎక్కువగా ఉదయం సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్యలు, మైనర్ పిల్లల డ్రైవింగ్ గురించి, ఈవ్ టీజింగ్ గురించి, మైనర్లు వాహనాలను నడిపే విషయం గురించి , మైనర్లు వాహనాలను నడిపితే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ గురించి, ప్రైవేటు స్కూల్స్ ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు జిల్లా ఎస్పీ కి వినతి పత్రం సమర్పించారు. ఎవ్వైనా సంఘటన జరిగితే స్థానిక పోలీస్ అధికారులకు (లేదా) డయల్ 100, 8688831568 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ డి ఎస్ పి రమేష్, స్పెషల్ బ్రాంచ్ డి ఎస్ పి సీతారామయ్య, స్పెషల్ బ్రాంచ్ సి ఐ శ్రీనివాసరావు, వెల్ఫేర్ ఆర్ ఐ శ్రీనివాస రావు, పోలీసు అసోసియేషన్ సభ్యులు కరిముల్లా, లక్ష్మణ్, హుస్సేన్ ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## మన కోసం మంచి ప్రభుత్వం

**ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ చేసిన జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, కూటమి నేతలు**



**గుంటూరు మేజర్ న్యూస్:** యన్ డీ ఏ కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన పట్ల ప్రజలు అనందం వ్యక్తం చేస్తున్నారని, ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సుపరిపాలనపై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి హర్షం వ్యక్తం చేశారు. శనివారం 70 , 71 సచివాలయ పరిధిలోని శ్రీనివాసరావుతోటలో సచివాలయం సిబ్బంది, కూటమి నేతలతో కలిసి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంచిపెట్టారు. ప్రభుత్వం పరిపాలన పై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూవైసీపీ పరిపాలన ఒక పీడకల అని జగన్ ఓడిపోవడంతో తమ గుండెల్లో పెనుభారం దిగినట్లుగా ఉందంటూ ప్రజలు చెబుతున్నారన్నారు. అతిపెద్ద సంక్షోభంలోనూ సంక్షేమాన్ని, అభివృద్ధిని కొనసాగిస్తున్న చంద్రబాబు నాయకత్వం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేయటం ఎంతో ముదావహం అన్నారు. ఇది మంచి ప్రభుత్వం అంటూ మేము చెప్పేలోపే ప్రజలు ఈ ప్రభుత్వం చేసిన మంచి పనుల గురించి వివరిస్తున్నారని, చంద్రబాబు, పవన్ లు రాష్ట్రాన్ని కాపాడుతున్నారంటూ చెప్పడం కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు ఎంత సంతృప్తిగా ఉన్నారో అర్థమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వానికి, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ప్రజల ఆశీస్సులు, భగవంతుడు ఆశీర్వాదాలతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ఆళ్ళ హరి అకాంక్షించారు. కార్యక్రమంలో 70, 71 వ సచివాలయం సిబ్బంది టీ బ్రాహ్మణి, పీ శ్రీను, యన్ మౌనిక, డీ లక్ష్మి దేవి, ఏ శ్రీ విద్య, జె కమల కుమారి, వరలక్ష్మి, ప్రభు, ఛారి, కూటమి నేతలు వడ్డే సుబ్బారావు, చింతకాయల సాయి, బాలాజీ, గంధం బాబ్జి, అలా కాసులు, నెల్లూరి శ్రీను, మస్తాన్ వలి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ నిరులలో గురజాడ జయంతి వేడుక



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు శివారు పలకలూరు రోడ్ విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజినీర్ కాలేజీలో సంఘసంస్కర్త గురజాడ అప్పారావు 162వ జయంత్యుత్సవ వేడుకలు శని వారం ఘనంగా జరిపారు. ఈ సభ కు ముఖ్య అతిథి గా సామాజిక వేత్త రమాదేవి విచ్చేసి మహిళా భద్రత, సామాజిక మధ్యమాల లో మహిళలపై జరుగుతున్న అనుచిత ప్రచారాలు, మహిళా సాధికారికత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం గురజాడ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక, కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక అధికారిణి డాక్టర్ హెచ్ భవాని, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పొన్నూరులో ఈనెల 23న కెనాన్ వర్క్ షాప్



**పొన్నూరు మేజర్ న్యూస్:** ఈనెల 23వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2 గంటల కు స్థానిక షరాఫ్ బజార్ లోని పల్సెస్ మర్చంట్ అసోసియేషన్ హాలు నందు పొన్నూరు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కెనాన్ కంపెనీ వారి వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ జిలాని తెలిపారు. వర్క్ షాప్ ను మున్సిపల్ కమిషనర్ ఎం రమేష్ బాబు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. పట్టణ మరియు పరిసర ప్రాంత ఫోటో గ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి జి.ఎల్.రాయ్: డా.టి.రాజారావు

**పొన్నూరు మేజర్ న్యూస్** ప్రముఖ అంబేద్కర్ వాది, రచయిత, న్యాయవాది, సామాజిక ఉద్యమ కారుడు గోళ్ళమూడి లజపతి రాయ్ (జి.ఎల్.రాయ్) అకాల మృతి తీరనిలోటని పౌర హక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ టి.రాజారావు అన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం షాదిఖానాలో శనివారం సాయంత్రం జరిగిన ప్రముఖ అంబేద్కర్ వాది గోళ్ళమూడి లజపతి రాయ్ (జి.ఎల్.రాయ్) సంస్మరణ సభలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ టి.రాజారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, పౌర సమాజానికి జి.ఎల్.రాయ్ చేసిన సేవలను కొనియాడారు. జి.ఎల్.రాయ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మానవ హక్కుల వేదిక ఉమ్మడి గుంటూరు జిల్లా కన్వీనర్ జిఎస్ రాయల్ అధ్యక్షత వహించిన ఈ సభలో కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ, అంబేద్కర్ వాది చేబ్రోలు రత్నరాజు, పొన్నూరు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ యన్.రూత్ రాణి, కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు తోడేటి శ్రీనివాస్, కిషోర్, గుడిసె వాసుల సంఘం అధ్యక్షులు బోలగాని వెంకటేశ్వర్లు, జి.ఎల్.రాయ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, దళిత, ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు, పాల్గొని మాట్లాడారు.

## పోషకాహారంతో ఆరోగ్య పరిరక్షణ.. సిడిపిఓ ప్రసూనా



**మేడి కొండూరు మేజర్ న్యూస్:** పౌష్టికాహారంతో ఆరోగ్యంగా, ఉత్సాహంగా జీవించవచ్చని ఫిరంగిపురం ఐసిడిఎస్ సీడీపీఓ ప్రసూనా అన్నారు. మేడి కొండూరు మండలం పేరేచర్ల గ్రామం ఎస్సీ కమ్యూనిటీ హాల్ ల శనివారం పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా గర్భిణీలు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పోషకార మాసోత్సవాలు పోషకాహార లోపాలను అధిగమించి ఆరోగ్య వంతమైన జీవితం గడపవచ్చు అనే అవగాహన పెంపొందించుకోవాలి అనేది వుద్దేశ్యం అని తెలిపారు.సూపర్వైజర్ కృష్ణ కుమారి మాట్లాడుతూ పోషకాహార అవగాహన తో తక్కువ ఖర్చుతో రక్తహీనత మరియు శిశు ఆరోగ్యం అవగాహన ద్వారా మెరుగు. పరుచుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్, అంగన్వాడీ కార్యకర్తలు.మహిళలు పాల్గొన్నారు